జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 20 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



## బంగ్లాదేశ్‌లో అదుపు తప్పుతున్న పరిస్థితులు

- తమ పౌరులకు అలర్ట్ జారీ చేసిన అమెరికా
- ఇంక్విలాబ్ మంచ్ నేత హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో హింస
- భారత వ్యతిరేకిగా ముద్రపడ్డ హాదీ
- తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అమెరికా
- బ్రిటన్ కూడా ట్రావెల్ అడ్వైజరీ జారీ
- శనివారం జరగనున్న హాదీ అంత్యక్రియలు, భారీగా ట్రాఫిక్ జామ్ అవకాశం
- దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితి

## టీ పార్టీలో సరదా ముచ్చట్లు

- వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను
- మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ
- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య





## ఈడీ దూకుడు

- బెట్టింగ్ యాప్స్ కేసు... క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ
- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1lbet మనీలాండరింగ్ కేసులో చర్యలు

# ఢిల్లీలో సీఎం బిజీ బిజీ

- నిధుల మంజూరు కోసం కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు
- జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు ఇవ్వాలని వినతి
- ఈ ఆర్థిక సంవత్సరంలో సాస్కీ పథకం అమలుకు రూ.10,054 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులను ఆమోదించాలని వినతి
- సీఎం వెంట రాష్టానికి చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు



**న్యూ ఢిల్లీ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు వివిధ ప్రాజెక్టుల కోసం నిధులు మంజూరు చేయాలని పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర జల్ శక్తి శాఖా మంత్రి సీ.ఆర్.పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చించారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో పాటిల్‌ను కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ - మిగతా3లో



## పొట్టి శ్రీరాములు పేరిట జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకం డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి**

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో తాగునీటి పథకానికి 'అమరజీవి జలధార' పేరును ఖరారు చేసినట్టు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును అందరూ తలచుకొనేలా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన జల్‌జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ పథకాన్ని రాష్ట్రంలో అమరజీవి జలధార అని వ్యవహరించనున్నట్టు తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన పోస్టర్‌ను డిప్యూటీ సీఎం విడుదల చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో పవన్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5 ఉమ్మడి జిల్లాల పరిధిలో 5 ప్రాజెక్టులను ఈ పథకంలో భాగంగా చేపడుతున్నారు. ఉమ్మడి ప్రకాశం, చిత్తూరు, పల్నాడు, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఈ పథకం కోసం రూ.7,910 కోట్లు ఖర్చు చేయనున్నారు. రాబోయే 30 ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు

# పెట్టుబడులపై వైసీపీ కుట్ర



- ఐటీ ప్రాజెక్టులతో యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయి
- రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారు
- ఇప్పటి పరిస్థితుల్లో ఒకవేళ ఏదైనా తప్పు చేస్తే అమ్మ తిట్టినా మనం బాధపడకూడదు
- ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు: నారా లోకేశ్
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



## తమిళనాడులో ముసాయిదా 'సర్' ఓటర్ల జాబితా ప్రచురణ..

- 97 లక్షల మంది ఓటర్లు తొలగింపు
- 66,44,881 మంది ఓటర్లు బదిలీ
- 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు
- 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా జాబితా

## అలాంటి ఒప్పందమేదీ జరగలేదు

- నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది
- సీఎం పదవిని ఇద్దరు వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు'
- కర్ణాటకలో సీఎం మార్పుపై సిద్ధరామయ్య

# ఘనంగా సాయుధ దళాల జెండా దినోత్సవం



- ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్, హోం మంత్రి అనిత
- భారత్ సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యంత క్రమశిక్షణ గల, ధైర్య సాహసాలతో కూడిన దళాలు.
- అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు కూడా దేశ రక్షణ కోసం అప్రమత్తంగా ఉంటారు
- వర్షం, మంచు, వేడి, చలి ఏ పరిస్థితి వచ్చినా వెనకడుగు వేయరు
- మన సైనికులు కేవలం యుద్ధాల్లోనే కాకుండా భూకంపాలు, వరదలు, తుఫాన్లు కొండ చర్యలు విరిగినప్పుడు ముందుగా అక్కడికి చేరేది మన సాయుధ దళాలే

**అమరావతి**

మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై రూపొందించిన 'మన మార్గదర్శి' పుస్తకాన్ని గౌరవ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి హోం మంత్రి అనిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ..ఇది సాధారణ కార్యక్రమం కాదు. మన దేశానికి ప్రాణాలర్పించిన సైనికులను గుర్తు చేసుకునే రోజు. వారికి మనం కతజ్ఞతలు చెప్పుకునే - మిగతా3లో

# కొత్త అధ్యక్షులపై లోకేష్ మార్క్

**విజయవాడ :** కూటమిలో ఆయనదే కీరోల్. ఏపీ సర్కార్‌ను నడిపించడంలో కూడా కీలక పాత్ర. తెలుగు దేశం పార్టీలో ఆయనే నంబర్ 2. అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో కీలక వ్యవహారాలన్నీ లోకేశ్ చక్కబెడుతున్నారు. ఈ క్రమంలో లేటెస్ట్‌గా టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం ఆసక్తికరంగా మారింది. 26 జిల్లాలకు అధ్యక్షులను ఖరారు చేశారు. రాష్ట్ర కార్యవర్గం కూర్పును పూర్తి చేశారు. ఇప్పటికే ఖరారు చేసిన 26 మంది ఎంపిక సమయంలో పార్టీ త్రిసభ్య కమిటీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. అయితే టీడీపీ జిల్లా రథసారథుల లిస్ట్‌ను చూస్తే ఎక్కువగా కొత్తవారే ఉన్నారు. ఇందులో ఎక్కువ మంది లోకేశ్ టీమ్‌లోని కీలక లీడర్లుగా చెబుతున్నారు. జిల్లా అధ్యక్షుల నియామకంలో క్యాస్ట్ ఈక్వేషన్స్‌కు, సీనియారిటీకి ప్రయారిటీ ఇవ్వడంతో పాటు యువనేతలకు ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీ హైకమాండ్. కొత్తగా అధ్యక్ష బాధ్యతలు తీసుకోబోయేవారిలో సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, కొమ్మాలపాటి శ్రీధర్, పిల్లి మాణిక్యాలరావు, బీద రవిచంద్ర, సుగవాసి ప్రసాద్ ఉన్నారు. సేమ్‌టైమ్ యువతకు కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇచ్చారు. కిమిడి నాగార్జున, మోజోరు తేజోవతి, పట్టాభిరామ్, కోట్ని బాలాజీ, జ్యోతుల నవీన్, బొడ్డు వెంకటరమణ చౌదరి, గుత్తల సాయి, సలగల రాజశేఖర్, ఎంఎస్ రాజు, సి.భూపేష్ రెడ్డి వంటి వారు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలోపు వారే. వీరంతా లోకేశ్ టీమ్‌గానే చెబుతున్నారు.లోకేశ్ టీమ్ అంటే అంతా యువనేతలే. పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోనూ యంగ్ లీడర్లు..దూకుడుగా పనిచేసే నాయకులే ఉన్నారు. అయితే 26 జిల్లా అధ్యక్షుల్లో పదికి పైగా జిల్లాలకు పార్టీ పగ్గాలు..యువ నేతలకు ఇచ్చారు. అయితే ఈ క్రమంలో వైజాగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. యువ నాయకులంతా మిస్సైల్స్‌లాగా పనిచేస్తుంటే..సీనియర్ లీడర్లు జీపీఎస్‌లాగా డైరెక్షన్స్ ఇస్తున్నారని చెప్పారు లోకేశ్‌అంటే యువ నేతలంతా మిస్సైల్స్ లాగా దూసుకెళ్తుంటే ..సీనియర్ లీడర్లు జీపీఎస్ లాగా దారి చూపుతున్నారని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఏ మిస్సైల్ టార్గెట్‌ను చేజ్ చేయాలన్నా జీపీఎస్ మస్ట్ అన్నారు లోకేశ్. ఏపీ అభివృద్ధికి యువనేతలంతా మిస్సైళ్లలా



పనిచేస్తుంటే..సీనియర్ నాయకులు జీపీఎస్‌లా మార్గదర్శ కత్వం చేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు, అశోక్ గజపతిరాజు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు జీపీఎస్‌లైతే..కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు, తాను మిస్సైళ్లమని స్పష్టం చేశారు. అదే వేదికపై సీనియర్ లీడర్లు కూడా లోకేశ్‌కు ఎలివేషన్ ఇవ్వడం మరింత ఇంట్రెస్టింగ్ డిస్కషన్ అవుతోంది.యువగళం పాదయాత్రకు ముందు లోకేశ్‌ను చాలామంది లీడర్‌గా యాక్సెప్ట్ చేయని పరిస్థితి. అదే లోకేశ్‌ను ఇప్పుడు ఫ్యూచర్ లీడర్‌గా..ఇక చిన్నబాబే తమ పార్టీ అధినేత అన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తమ వారసులను కూడా లోకేశ్ వెంట నడిచేలా ప్రోత్సహి స్తున్నారు టీడీపీ లీడర్లు. దీంతో టీడీపీలో టీమ్ లోకేశ్ కీరోల్ అయిపోయింది. ఇష్యూ ఏదైనా..పార్టీలో ఏ చిన్న పాబ్లమ్ ఉన్నా ఇట్టే సమసిపోయేలా చేయడంతో పాటు..నో డౌట్స్, నో కన్‌ఫ్యూజన్స్..వీఆర్ వన్ అనే ఇండికేషన్స్ పంపిస్తున్నారు. టీడీపీని మరో ముప్పై ఏళ్లు పవర్ ఫుల్ పార్టీగా ఉంచేలా..యంగ్ టీమ్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. సేమ్‌టైమ్ ఇప్పటివరకు ముప్పై ఏళ్లుగా పార్టీకి అండగా, పునాదుల్లా నిలిచిన నేతలను కూడా అదే స్థాయిలో గౌరవిస్తున్నారు. సలహాలు, సూచనలు మీవి..దూకుడుగా పనిచేసేది తామంటూ యువనాయకులతో స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడుతున్నారు లోకేశ్. ఈ స్ట్రాటజీ టీడీపీకి ఫ్యూచర్ బేస్డ్‌గా ఎంతో యూజ్ అవుతుందని..లోకేశ్ పనితీరు పార్టీకి రోజురోజుకు హైప్ తీసుకొస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# పర్యాటక శాఖ పరిధిలోకి రుషికొండ ప్యాలెస్

**విశాఖపట్టణం :** గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లు ఖర్చు పెట్టి వైజాగ్‌లో నిర్మించిన రిషికొండ భవనాన్ని టూరిజం శాఖకు ఆదాయం తెచ్చేలా డెవలప్ చేస్తామన్నారు ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి. రుషికొండ ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీలో వీరు సభ్యులు.గత ప్రభుత్వం అధునాతనంగా నిర్మించిన రిషి కొండ ప్యాలెస్ ఖర్చు 500 కోట్లు అంటూ అప్పటి విపక్షాలైన టీడీపీ, జనసేన పదే పదే ఆరోపించాయి. అయితే తాము అధికారంలోకి వచ్చాక ఆ భవనాన్ని ఎలా వాడాలి అన్నది అర్థం కావడం లేదు అన్నట్టు చెప్పుకొచ్చారు. ప్రతీ నెలా దాని నిర్వహణ ఖర్చు ప్రభుత్వానికి భారంగా మారింది. అందుకే రిషి కొండ ప్యాలస్‌ని ఏం చెయ్యాలి అనే దానిపై చర్చించడానికి మంత్రుల కమిటీ వేసింది ప్రభుత్వం. వారి భేటీ వెలగపూడి సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు గత భేటీలో సూచనల మేరకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని పర్యాటక శాఖ అధికారులు సబ్ కమిటీ ముందుంచారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై వెబ్ సైట్ లో స్పందన కోరగా 1517 మంది ప్రజలు, 44 మంది స్టేక్ హోల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారని అత్యధిక శాతం ప్రజలు గత ప్రభుత్వం చేసిన తప్పును త్వరితగతిన సరిదిద్ది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారని వెల్లడించారు. మరికొందరు హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, సైన్స్ ప్లానిటోరియం, మైస్, వెల్ నెస్ సెంటర్ గా, ప్రభుత్వ కార్యాలయంగా వినియోగిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సబ్ కమిటీ వెల్లడించింది. అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణలోకి తీసుకొని ప్రజలకు ఉపయోగపడుతూనే, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టేలా రుషికొండ ప్యాలెస్ ను వినియోగించేలా నిర్ణయం



తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఫలక్ నామా ప్యాలెస్ కట్టడాన్ని సహజత్వం కోల్పోకుండా ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశాన్ని ఉదహరించారు.మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం రుషికొండపై పర్యాటక శాఖకు అధిక ఆదాయాన్నిచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో విజయనగర, కళింగ, చోళ, పల్లవ, గజపతి, వేంగి, ఈస్టర్న్ గంగ తదితర పేర్లతో కూడిన 7 బ్లాక్ లతో 19,968 చదరపు మీటర్లలో రాజప్రాసాదం లాంటి ప్యాలెస్ ను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రస్తుతం ప్రతి నెలా 25-30 లక్షల మెయింటెనెన్స్ చార్జీల భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని తీసుకున్నామని త్వరలోనే దీన్ని పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా, ప్రజలకు కూడా ఉపయోగపడేలా సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే టాటా, అట్మోస్ఫియర్ కోర్, ఐహెచ్ సీఎల్, హెచ్ఈఐ తదితర సంస్థలు ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లిబుచ్చాయని, మరికొన్ని విదేశీ సంస్థలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయన్నారు. కొన్నింటికి పూర్తిస్థాయి స్పష్టం రావాల్సి ఉందన్నారు. మరో భేటీకి పూర్తి స్పష్టత వస్తుందని అనంతరం రెండు మూడు ప్రతిపాదనలు కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి ఆ తర్వాత సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరగా మరోసారి భేటీ అయి రుషికొండ ప్యాలెస్ పై కీలక నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సిమలో సైలెంట్ వేవ్...

**కర్నూలు :** రాయలసీమలో వైసీపీ క్రమంగా పుంజుకునట్లు కనిపిస్తుంది. కూటమి పార్టీ నేతల్లో విభేదాలతో పాటు వైసీపీ పట్ల సానుకూలత ఒకరకంగా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో కలసి వచ్చే అంశంగా కనిపిస్తుంది. రాయలసీమలో మొత్తం యాభై రెండు శాసనసభ నియోజకవర్గాలున్నాయి. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతో పాటు పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు రాజధాని అమరావతికే తెచ్చిన రుణాలన్నీ పెడుతున్నారన్న ప్రచారం కూడా కూటమి పార్టీలకు ఇబ్బందికరంగా మారిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో ఒక ఊపు ఊపిన కూటమి ఈసారి మాత్రం కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని ఖచ్చితంగా చెప్పాలి. అందులోనూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ప్రభావం కూడా కూటమి పై ప్రతికూలత చూపుతుందని అంటున్నారు.గత ఎన్నికల్లో కర్నూలులో పద్నాలుగు స్థానాలుంటే రెండు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. అది కూడా ఆలూరు, మంత్రాలయంలో మాత్రమే ఫ్యాన్ పార్టీ గలిచింది. ఆదోనిలో బీజేపీ, మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో టీడీపీ విజయం సాధించింది. అనంతపురం జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాలుంటే కూటమి గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. ధర్మవరంలో మాత్రం బీజేపీ గెలిచింది. మిగిలిన పదమూడు చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కడపలో పది నియోజకవర్గాలుంటే అందులో మూడింటిలో వైసీపీ మిగిలిన చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ గెలుచుకున్నాయి. వైసీపీ బద్వేలు, కడప, మైదుకూరుల్లో మాత్రమే గెలిచింది. ఇక చిత్తూరు జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాలుంటే రెండింటిలో మాత్రమే వైసీపీ గెలిచింది. తంబళ్లపల్లి, పుంగనూరులో వైసీపీ గెలుపొందగా తిరుపతిలో జనసేన గెలిచింది.ఇప్పటికే కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పరిస్థితులు మారాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇక్కడ కూటమి నేతలు యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వైసీపీ నేతలు క్రమంగా బలం పుంజుకుంటున్నట్లు కనపడుతుంది. ఇక వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ మరింత బలపడే అవకాశాలున్నాయని అంటున్నారు. వేవ్ ఇప్పుడు సీమ జిల్లాల్లో మారిందన్నది నిఘా వర్గాలు కూడా ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం. ప్రజల్లో అధికార పార్టీపై ఎప్పుడూ అసంతృప్తి ఉంటుంది. అది ప్రతిపక్ష పార్టీకి కొంత అనుకూలంగా మారుతుంది. మరొకవైపు జగన్ ను సీమ ప్రాంత వాసిగా చూడటంతో మరికొంత ప్లస్ అయిందని అంటున్నారు. మరి చివర వరకూ ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం రాయలసీమలో కూటమికి కష్టాలు.. వైసీపీకి వేవ్

## ఢిల్లీలో సీఎం బిజీ బిజీ

-మొదటిపేజీ తరువాయి

అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు. జల్ జీవన్ మిషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని, అలాగే దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని సీఎం కోరారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి పూర్వోదయ, సాస్కీ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ కు చేయూత ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరిన ముఖ్యమంత్రి కరవు పీడిత ప్రాంతాల దాహార్తిని తీర్చేందుకు, సాగునీటి అవసరాల కోసం గోదావరి వరద జలాల మళ్లింపు కోసం చేపట్టే పోలవరం%-% నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని సీఎం విజ్ఞప్తి. సాస్కీ కింద మంజూరైన వివిధ ప్రాజెక్టులను సత్వరం చేపట్టాలని కేంద్ర మంత్రికి విన్నవించిన సీఎం. విశాఖలో యూనిటీమాల్ నిర్మాణం, అఖండ గోదావరి కింద చేపట్టిన హావ్ లాక్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు, గండికోట పర్యాటక ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో మూడు వర్కింగ్ విమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వాలని కోరిన సీఎం. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఈ పనులకు గానూ రూ.10,054 కోట్లు సాస్కీ కింద మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి. కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా మంత్రి సర్బానంద సోనోవాల్‌ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిశారు. ఈ సందర్భంగా దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించిన సీఎం చంద్రబాబు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు కతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు. “చిప్ టు షిప్” విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని వినతి. కేంద్ర గహ నిర్మాణం, పట్టణాభివద్ధి వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులను ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం. సీఎం చంద్రబాబు వెంట ఎంపీలు సానా సతీష్ బాబు బైరెడ్డి శబరి పార్థసారథి మాగంటి శ్రీనివాసులు రెడ్డి ఇతర పార్లమెంటు రాజ్యసభ సభ్యులు ఉన్నారు

## పెట్టుబడులపై వైసీపీ కుట్ర

**రాజమండ్రి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం) రాజమండ్రిలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో నూతన భవనాలను ప్రారంభించారు. అలాగే, కాలేజీలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో నూతన భవనాలను ప్రారంభించారు.

జగన్ అండ్ కో కుట్ర చేస్తున్నారు.. ఈ సందర్భంగా ప్రసంగించారు మంత్రి నారా లోకేశ్. ఐటీ పెట్టుబడులు, యువత ఉద్యోగాలపై జగన్ అండ్ కో కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. యువత భవిష్యత్‌పై ద్వేషంతోనే జగన్ ఈ పని చేస్తున్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే పలు ఐటీ సంస్థలపై వైసీపీ పిల్ వేసిందని ప్రస్తావించారు. ఇటీవల రహేజా ఐటీ పార్క్‌పైనా పిల్ వేశారని ఫైర్ అయ్యారు. ఐటీ ప్రాజెక్టులతో యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారని మండిపడ్డారు మంత్రి నారా లోకేశ్.

యువత భవిష్యత్‌పై జగన్‌కు ఇంత ద్వేషం ఎందుకు..? అని ప్రశ్నించారు. ఏపీకి వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలను అడ్డుకోవాలనే ఆలోచనా సబబా..? అని నిలదీశారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకూడదని ధైర్యం చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శక్తి దేవుడు ఇస్తారని తెలిపారు. తాను ఏ తప్పు చేసినా అమ్మ కొట్టేవారని గుర్తుచేశారు. ఇప్పటి పరిస్థితుల్లో ఒకవేళ ఏదైనా తప్పు చేస్తే అమ్మ తిట్టినా మనం బాధపడకూడదని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు: నారా లోకేశ్

చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

టీడీపీలో ‘అలక’ అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. “ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి” అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

## ఘనంగా సాయుధ దళాల జెండా దినోత్సవం

-మొదటిపేజీ తరువాయి

రోజు. భారత్ సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యంత క్రమశిక్షణ గల, ధైర్య సాహసాలతో కూడిన దళాలు. మన సైనికుల బలం కేవలం ఆయుధాల్లో కాదు. వారి ధైర్యం త్యాగం ఎటువంటి పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహిస్తారు. అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు కూడా దేశ రక్షణ కోసం అప్రమత్తంగా ఉంటారు. వర్షం, మంచు, వేడి, చలి ఏ పరిస్థితి వచ్చినా వెనకడుగు వేయరు. మన సైనికులు కేవలం యుద్ధాల్లోనే కాకుండా భూకంపాలు, వరదలు, తుఫాన్లు కొండ చర్యలు విరిగినప్పుడు ముందుగా అక్కడికి చేరేది మన సాయుధ దళాలే. మన దేశ ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నామంటే దానికి కారణం మన సైనికులు త్యాగమే. చాలామంది సైనికులు సంవత్సరాల తరబడి తమ కుటుంబాలకు దూరంగా ఉంటారు. కొంతమంది సైనికులు దేశం కోసం తమ ప్రాణాలు సైతం త్యాగం చేశారు. ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలు, యుద్ధంలో గాయపడిన సైనికులు వారు ఎంతో ధైర్యంగా జీవితం ముందుకు తీసుకెళ్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సైనిక్ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 10 కోట్ల కార్పస్ నిధిని కేటాయించింది. జూన్ 2024 నుండి ఇప్పటివరకు మరణించిన రక్షణ సిబ్బంది కుటుంబాలకు చెందిన అర్హులైన ఆధారితులకు మొత్తం 13 కారుణ్య నియామకాలు చేశామని తెలిపారు. దేశ రక్షణలో సేవలందించిన పలువురిని సత్కరించడంతో పాటు, సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాలు అత్యధికంగా సేకరించిన కలెక్టర్లు, జిల్లా సైనిక సంక్షేమ అధికారులను గవర్నర్ అబ్దుల్ నజీర్ సత్కరించారు.

## స్వర్ణగ్రామాలుగా సచివాలయాలు

**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. వాటి పేర్లను స్వర్ణగ్రామం శాఖగా మార్చనునట్లు ప్రకటించారు. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. ఒకటి లేదా లేదు రోజుల్లో దీనికి సంబంధించి జీవో జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిల్లో చాలా మార్పులు చేస్తుండగా.. ఇప్పుడు పేరును మార్చడం చర్చనీయాంశంగా మారింది.అమరావతిలోని సచివాలయంలో బుధవారం కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వాటి పేరును స్వర్ణగ్రామంగా త్వరలో మార్చుతున్నట్లు చంద్రబాబు స్పష్టతిచ్చారు. వీటి పేరును మార్చుతారనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. స్వర్ణంధ్ర విజన్-2047లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాను విజన్ యూనిట్లుగా ఉపయోగించుకోవాలని గతంలో చంద్రబాబు సూచించారు. విజన్ సాధించడంలో వీటి పాత్ర కీలకమని తెలిపారు. ఆ విజన్‌లో భాగంగా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తయారుచేశారు.ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చడం హాట్‌టాపిక్‌గా మారింది.గ్రామ స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# ప్రజా హక్కుల సాధనకై చలో ఢిల్లీని జయప్రదం చేయండి

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరిప్రసాద్ యాదవ్



గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)

ప్రజా హక్కుల సాధనకై దక్షిణ భారత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జనవరి 31వ తేదీన న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా చలో న్యూ ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గుంతకల్ పట్టణంలో శుక్రవారం ఉదయం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావాయ్ పై దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని, దేశ వ్యాప్తంగా ఈవీఎం లను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ లతోనే ఎన్నికలు నిర్వహించాలని. బీజేపీ అధికారంలోనికివస్తే విదేశాలలో దాగి ఉన్న నల్ల ధనాన్నీ తిరిగి తెన్ని ప్రతి భారతీయుడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మాటను నిలుపుకోవాలని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల విదేశీ విద్యకు బడ్జెట్లో ప్రత్యేకంగా లక్ష కోట్ల విధులు కేటాయించాలని,ప్రభుత్వ సంస్థలైన, ఎల్ఐసి, బిఎస్ఎన్ ఎల్. రైల్వే, ఉక్కు కర్మాగారం. ఓడ రేవులను యాదవిధిగా ప్రభుత్వాలే నిర్వహించాలని, భారత దేశంలోని 29 రాష్ట్రల లో ఎస్సీ లకు విద్య, ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని మరియు ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లను అదనంగా కల్పించాలని, ఆపరేషన్ కగా రును తక్షణమే నిలిపివేయాలని, కొత్తగా తెచ్చిన లెబర్ కోడ్ లను రద్దు చేసి యదావిధిగా కొనసాగించాలని. కోరు తూ చలో ఢిల్లి కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. కావున పై తెలిపిన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నా కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం నుండి బహుజ నులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయ కులు డాక్టర్ ప్రభాకర్, కరివేపా కు నాగరాజు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేవెల్ స్వామి దాస్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమూర్తి, సుంకన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** రాయదుర్గం పట్టణం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ మరియు రాయదుర్గం జనసేన ఇంచార్జ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ మంజునాథ్ గౌడ ప్రభుత్వ విప్, రాయ దుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీనివాసులు ని మర్యాదపూర్వ కంగా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించ డం జరిగింది.

## జగనన్న జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహిద్దాం

– ఎటపాక మండల వైసీపీ అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) పిలుపు



**ఎటపాక,ప్రజాజ్యోతి ప్రతినిధి (డిసెంబర్ 19)** :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎటపాక మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించాలని మండల వైసీపీ అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) పార్టీ శ్రేణులకు మరియు అభిమానులకు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు.ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా ముందుకు వచ్చి ఈ వేడుకలను నిర్వహించాలని సూచించారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా,పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు.ఈ వేడుకల్లో యువకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.జగన్మోహన్ రెడ్డి ఆశయాలను,ఆయన చేసిన మంచిని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఈ జన్మదిన వేడుకలను ఒక వేదికగా మార్చుకోవాలని ఆకుల వెంకట రామారావు ఈ సందర్భంగా పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు



**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్) :** అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు భవిత కేంద్రం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సైదున్నిసా,మండల విద్య శాఖ అధికారి చంద్రశేఖర్,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ పాల్గొన్నారు.ఎంపీడీవో సైదునిసా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రేమతో ఆదరించి వారిని బాగా చదివించాలి అన్నారు.భవిత కేంద్రానికి రెగ్యులర్ గా పంపిస్తే మీ పిల్లలలో మార్పు వస్తుంది అన్నారు.మీ పిల్లలు బాగా చదివిస్తే వారికీ ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయి అన్నారు.వారికీ మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నారు.మండల విద్య శాఖ అధికారి చంద్రశేఖర్ రావు మాట్లాడుతు సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్యం అందిస్తున్న అని రకాల అలవెన్స్ లను,అన్నిరకాల సౌకర్యాలను ఉపయోగించుకోవాలి అన్నారు.భవిత కేంద్రము లో ఐ.ఈ.ఆర్.పి ల సేవలు చాలా బాగున్నాయి అని ఐ.ఈ.ఆర్.పి లు అర్చన,చంద్రమోహన్ లను ఈ సందర్భంగా అభినదించారు.ఐ.ఈ.ఆర్.పి చంద్రమోహన్ మాట్లాడుతు సమగ్ర శిక్ష సహిత విద్య కార్య క్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలొ దివ్యంగా విద్యార్థులకు రన్నింగ్,మ్యూజికల్ చైర్ గేమ్స్ ఆడించి గెలుపొందిన విజేతలకు ప్రథమ,రెండవ,మూడవ బహుమతులను సైదున్నిసా,అరుణ,ఎం.ఈ.ఓ చంద్రశేఖర్ రావు పంపిణి చేసారు. ప్రథమ బహుమతి రన్నింగ్ రేస్ హేమశ్రీ పవన,రెండవ బహుమతి శ్రవణ్ కుమార్,మ్యూజికల్ చైర్ లొ ప్రథమ బహుమతి జయశ్రీ,రెండవ బహుమతి తెజేంద్ర రెడ్డి,మూడవ బావుమతి ముజేమిళ్ బహుమతులు అందుకొన్నారు.ఈ కార్యక్రమంలొ ఐ.ఈ.ఆర్.పి లు చంద్రమోహన్,అర్చన ,సి.ఆర్.పి రామ్మోహన్ రెడ్డి లాయర్పెద్దిరాజు సీడీపీఓ సూపెర్వైజర్స్ త్లిదండ్రులు దివ్యంగాఉ విద్యార్థులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలుకు పాలకొల్లులో హాల్ట్ ఉండాలి.


వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 20.** నరసాపురం నుండి విజయవాడ మీదుగా చెన్నై వెళ్ళే వందే భారత్ రైలుకు పాలకొల్లులో హాల్ట్ ఉండాలని వైస్సార్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు.శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.నరసాపురం పాలకొల్లు పరిసర ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనుకున్న వందే భారత్ ట్రైన్ పాలకొల్లు రైల్వే స్టేషన్లో ఆగక పోవడం విచారకరమని అయన పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గం,ఆచంట నియోజకవర్గ ప్రాంతాల ప్రజలకు పాలకొల్లు రైల్వే స్టేషన్ సెంటర్ పాయింట్ గా ఉన్నదనిఅటువంటి పాలకొల్లు రైల్వే స్టేషన్ లో వందే బారత్ రైలు ఆగాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.పాలకొల్లు,ఆచంట అమలాపురం, రాజోలు నియోజకవర్గ ప్రజలు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేయాలంటే విజయవాడ లేదా రాజమండ్రి వెళ్ళి ఆయా స్టేషన్ లు నుండి వెళ్ళేందుకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని.. కనీసం ఈ వందే బారత్ రైలు పాలకొల్లు రైల్వే స్టేషన్ లో హాల్ట్ ఉంటే ప్రయాణికులకు సౌకర్యంతో పాటు పాలకొల్లు అభివృద్ధి జరిగేటందుకు అవకాశం ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పాలకొల్లుకు చెందిన మంత్రి నిమ్మల రామానాయుడు వందే బారత్ రైలు హాల్ట్ విషయంలో పాలకొల్లు రైల్వే స్టేషన్ లో ఆగేలా కృషి చేయాలన్నారు. నర్సాపురం పార్లమెంటు సభ్యులైన కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ఇందుకు సహకరించాలని కోరుతున్నామన్నారు.

## "పాతదేవరాయపల్లిలో వెలగని వీధిలైట్లు... "ఇబ్బంది పడుతున్న ప్రజలు...పట్టించుకోని అధికారులు


# అనే ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు.



పాతదేవరాయపల్లిలో వెలగని వీధిలైట్లు ...
ఇబ్బంది పడుతున్న ప్రజలు...
పట్టించుకోని అధికారులు...

ఆత్మకూరు /అనంతసాగరం :డిసెంబర్ 11,ప్రజా జ్యోతి
నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి మెయిన్ బజారులో వరుసగా నాలుగు విద్యుత్ స్థంబాలకు గత నెల నుండి వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీధి లైట్లు లేని కారణంగా రాత్రి వేళలో వీధిలో తిరగాలంటే భయం వేస్తుందని, విష పురుగులు తిరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఆత్మకూరు / అనంతసాగరం డిసెంబర్ 19,ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి మెయిన్ బజారులో వరుసగా నాలుగు విద్యుత్ స్థంబాలకు గత నెల నుండి వీధి లైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..దీని పై డిసెంబర్ 12 వ తేది ప్రజా జ్యోతి లో "పాతదేవరాయపల్లిలో వెలగని వీధిలైట్లు..."ఇబ్బంది పడుతున్న ప్రజలు..." "పట్టించుకోని అధికారులు..." అనే కథనం ప్రచురణ చేసింది..ఈ కథనానికి స్పందించిన అధికారులు ఎట్టకేలకు గ్రామంలోని ఏఏ విద్యుత్ స్థంబాలకు లైట్లు వెలగడం లేదో గుర్తించి అ విద్యుత్ స్థంబాలకు కొత్త లైట్లు ఏర్పాటు చేశారు..దింతో గ్రామ ప్రజలు అధికారులకు, ప్రజా జ్యోతి న్యూస్ కు ధన్యవాదములు తెలిపారు...





## చింతకొమ్మదిన్నె మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 19 :** పోలియో ఒక ప్రమాదకరమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా చిన్నారులను ప్రభావితం చేస్తూ శరీర అవయవాలకు హానికరంగా పనిచేసి కాళ్లు, చేతులు కదలకుండా చేసే పక్షవాతం (పరాలిసిస్)కు కారణమవుతుంది. ఈ వ్యాధిని నివారించేందుకు పోలియో టీకా లేదా పోలియో చుక్కలు అత్యంత అవసరం.పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి పిల్లవాడికి రెండు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నిర్మలమైన ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా పోలియో వ్యాధిని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం ఫలితంగా భారతదేశం కూడా పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందింది. అయితే, భారతదేశానికి పొరుగు దేశాలలో పోలియో కేసులు నమోదవుతుండటంతో ముందస్తు జాగ్రత్త చర్యగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈసారి ఎంపిక చేసిన కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 21వ తేదీన పోలియో బూత్‌లలో టీకాలు వేయనున్నారు. అలాగే 21 మరియు 22 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి 0--5 సంవత్సరాల లోపు ఏ బిడ్డ కూడా మిగిలిపోకుండా టీకాలు అందించనున్నారు.ఈ నేపథ్యంలో చింతకొమ్మదిన్నె మండలంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల అభివృద్ధి అధికారి శ్రీ కుళ్లాయి బాబు గారితో పాటు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సబ్–యూనిట్ అధికారి మురళీధర్, పర్యవేక్షకుడు జనార్దన్, ఆరోగ్య సహాయకుడు బ్రహ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ పాల్గొన్నారు. చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 80 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్ తెలిపారు.అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వ్యాక్సినేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చివరగా భగత్ సింగ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమం దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్

పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఈ. శ్యామ్ కుమార్




**పత్తికొండ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** పత్తికొండ పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారుఈ ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతిపత్రాలను ఎమ్మెల్యే కి నేరుగా అందజేశారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పెన్షన్లు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ, విద్యుత్, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ , సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడమే ప్రజాదర్బార్ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# బాపట్లలో ప్రజా దర్బార్ -సమస్యలపై ఎమ్మెల్యే నేరుగా స్పందన



**బాపట్ల డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ %– – సీవీఏపీ (పీ––4) కార్యాలయంలో ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరై ప్రజల నుంచి పిర్యాదులు, వినతులు నేరుగా స్వీకరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా విని, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే చర్చించిన ఎమ్మెల్యే, ప్రతి అంశాన్ని ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపల్ సేవలు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై వచ్చిన వినతులకు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలన్న లక్ష్యంతో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఆదాయ వనరుల పెంపుదల , ఈ గవర్నెన్స్ పై శిక్షణా కార్యక్రమం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు స్థానిక సంస్థల ఆదాయ వనరుల పెంపుదల ( ఓ.ఎస్.ఆర్ ) , ఈ గవర్నెన్స్ పై వర్చువల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను సమర్థవంతంగా పెంపొందించడం లో ఓ.ఎస్.ఆర్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. వీటితోపాటు ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా పారదర్శకంగా అందించేందుకు ఈ గవర్నెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ పంచాయతీల అభివ ృద్ధి కి ప్రభుత్వ నిధులపై ఆధారపడటాన్ని తగ్గించి ,ఆదాయ వనరులను ఎలా పెంచాలో ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ అందించడం జరిగిందన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులకు తదుపరి శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ,గ్రామ ,వార్డు సచివాలయం అధికారి దుంపల అప్పన్న , డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, పి.డి. ఓ ఆర్ సంతోష్ గౌరీ బాబు , ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయరాం , డిజిటల్ అసిస్టెంట్ డి భాను ప్రకాశ్ , విలేజ్ సర్వేయర్ కె ప ృథ్వీ రాజు , విఆర్వో వి వంశీ క ృష? , తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరి పోలీస్ స్టేషన్లో డీఎస్పీ తనిఖీ



**తుగ్గలి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలని డీఎస్పీ వెంకటరామయ్య అన్నారు. శుక్రవారం జొన్నగిరి పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐ మల్లికార్జున ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకటరామయ్య మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలాగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి శేఖర్ గౌడ్, ఎస్పై మల్లికార్జున, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సద్దాం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** ఆళ్లగడ్డ పట్టణం సద్దాం కాలనీలో డ్రైనేజ్ వాటర్ సమస్య వల్ల ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులను కలిసి, డ్రైనేజ్ ని క్లీన్ చేసి తక్షణమే సిసి రోడ్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కు మరియు సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# అటల్ బిహారీ వాజపేయి దేశ రాజకీయాలకు అందించిన సేవలు చిరస్మరణీయం

- ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో అటల్ పాత్ర చరిత్రలో శాశ్వతం
- ఆయన పాలనా ద ృక్పథాన్ని కొనసాగిస్తూ మోదీ నాకతత్వంలో అభివ ృద్ధి పథంలో దేశం
- యువత అటల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఆయన ఆలోచనలను , ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతీ ఒక్కరి బాధ్యత
- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్





**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్:** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దేశ రాజకీయాలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. దేశ అభివ ృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్న అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా శ్రీకాకుళం మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుస్థిరమైన సుపరిపాలన, జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో అటల్ బిహారీ వాజపేయి పాత్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. అటల్ పాలనా ద ృక్పథాన్ని కొనసాగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగవంతమైన అభివ ృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివ ృద్ధి, పేదల సంక్షేమం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు దేశాన్ని ఆత్మనిర్భర భారత్ దిశగా నడిపిస్తున్నాయని పేర్కొన్నా రు. బహిరంగ సభ అనంతరం శ్రీకాకుళం పట్టణంలోని సూర్య మహల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అటల్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజపేయి రాజకీయాలకు మర్యాద, విలువలు నేర్పిన మహానాయకుడని, అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని సంపాదించిన నాయ కుడిగా చరిత్రలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. అటల్ కవిత్వం, వాగ్ధాటి, సమన్వయ ద ృష్టి రాజకీయాలకు కొత్త మార్గాన్ని చూపాయని, యువత ఆయన జీవితం నుంచి సూార్తి పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అటల్ మోదీ సుపరిపాలన యాత్ర సభతో పాటు అటల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో రాజకీయంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు , సత్య కుమార్ యాదవ్ , ఎమ్మెల్యేలు నడుకుదుటి ఈశ్వర రావు ( ఎన్.ఈ.ఆర్ ), గోండు శంకర్ , మామిడి గోవింద రావు ,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి విశిష్ట గుర్తింపు.

వరుసగా రెండోసారి 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సర్టిఫికేషన్ .

ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనమే జయ మహా పాత్ర.








**ముత్తుకూరు, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి )** భారత దేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విశిష్ట గుర్తింపును సాధించింది. శుక్రవారం ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనమే జయ మహా పాత్ర ప్రజా జ్యోతి కి తెలియజేశారు. 2025–26 సంవత్సరానికి ప్రతిష్టాత్మక 'గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ పొందడం గర్వకారణం అని ఆయన తెలియజేశారు. కంపెనీలో పనిచేసే ఉద్యోగులు కంపెనీ గురించి సర్వేలో వ్యక్తపరిచే అభిప్రాయం ఆధారంగా ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్ లభిస్తుందన్నారు. ఈ సంవత్సరం 86 శాతం మంది ఉద్యోగులు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ పని చేయడానికి గొప్ప ప్రదేశం అన్నారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంస్థ. ఈ సంస్థ కార్యాలయ సంస్క ృతి, ఉద్యోగి అనుభవం, ఆదాయాన్ని పెంచే నాయకత్వం, ఉద్యోగి నిలుపుదల ఆవిష్కరణల వ ృద్ధి, తదితర అంశాలపై పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.రెండవ సంవత్సరం గ్రేట్ ప్లేస్ టు వర్క్–సర్టిఫైడ్ సంస్థగా గుర్తింపు పొందడం జీవిత సమతుల్యత, వ ృద్ధి, అవకాశాలు, ఉద్యోగుల శ్రేయస్సుకు నిదర్శనము అన్నారు. బ ృంద సభ్యులు వ్యక్తిగతంగా, వ ృత్తిపరంగా అభివ ృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి, అభివ ృద్ధి చెందడానికి వీలుగా వాతావరణాన్నిఅందించడానికి క ృషి చేస్తున్నామని తెలిపారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ పరిశోధన ప్రకారం ఉద్యోగస్తులు సర్టిఫైడ్ కార్యాలయంలో మంచి మేనేజ్మెంట్ ను పొందే అవకాశం 4.5 రెట్లు ఎక్కువ అన్నారు . సర్టిఫైడ్ కార్యాలయాల్లో చేరేందుకు 93శాతం ఉద్యోగస్తులు ఆసక్తి చూపుతారని ఆయన తెలిపారు. న్యాయపరమైన వేతనం పొందే అవకాశం, కంపెనీ లాభాలలో న్యాయమైన వాటాను సంపాదించే అవకాశం, పదోన్నతలో న్యాయమైన అవకాశం ఉంటుందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.

# వాట్సప్ ద్వారా ఇంటి వద్దే ప్రభుత్వ సేవలు

- మన మిత్ర కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 250 కి పైగా అందుబాటులో ప్రభుత్వ సేవలు
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర ( వాట్సప్ గవర్నెన్స్ ) కార్యక్రమం ద్వారా ఇంటి వద్ద నుండే ప్రభుత్వ సేవలను అందించే అవకాశాన్ని కల్పించిందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో పొందూరు 1,2,3 పరిధిలో వాట్సప్ గవర్నెస్ కార్యక్రమం పై ఇంటింటికీ వెళ్ళి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వివిధ విభాగాలకు చెందిన సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఆయా విభాగాలకు సంబంధించి ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందించే సేవలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు ప్రతీ శుక్రవారం అన్ని శాఖలు సంయుక్తంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ సేవలను సులభంగా పొందే మార్గాలను వివరిస్తూ ,ప్రభుత్వం కల్పించిన వాట్సప్ నంబర్ ను వారి వారి ఫోన్లో సేవ్ చేయించి ,వాట్సప్ ద్వారా డిజిటల్ సేవలు ఎలా పొందాలో క్షుణ?ంగా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 250 కి పైగా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళకుండానే ఇంటి వద్ద నుండే తమకు వర్తించాల్సిన ప్రభుత్వ పథకాలు ,ధ్రువపత్రాలు తదితర పనులను ఈ ఫ్లాట్ ఫారం ద్వారా పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్క పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మరియు గ్రామ ,వార్డు సచివాలయ అధికారి దుంపల అప్పన్న , పంచాయతీ అభివ ృద్ధి అధికారి పి జగదీశ్వర రావు , గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పరిపాలనలో జాబ్ మేళా జాడేది.





## 70 కోట్లతో అంగన్వాడి సిబ్బందికి మొబైల్స్.

## 15 కంపెనీల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు.

**ముత్తుకూరు, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వ పరిపాలనలో నిరుద్యోగ యువత యువకుల కోసం నియోజకవర్గంలో ఒక్క జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించిన సందరాలు ఎక్కడ ఉన్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ముత్తుకూరుకు విచ్చేసి అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి మొబైల్స్ పంపిని కార్యక్రమాన్ని నిర్వహించి అంగన్వాడి కేంద్రాల ద్వారా మంచి సేవలు అందించే బాధ్యతను సిబ్బంది తీసుకోవాల్సిన అవసరం ఉందని దిశా నిర్దేశం చేశారు. తదుపరి మత్స్య కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా 15 కంపెనీల బృందం జాబ్ మేళా విచ్చేసి నిరుద్యోగ యువత యువకుల నుంచి వివరాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం గురించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను విస్మరించిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి నుంచి డిగ్రీ స్థాయి వరకు ఇష్టపడిన రంగాల్లో ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు పది లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. క ృష?పట్నం రిలయన్స్ భూములు 17 సంవత్సరాలగా మూల పడి ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై చర్చించి ఉన్నామని త్వరలోనే పరిశ్రమల స్థాపన జరుగుతుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఈ సందరరేగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, జిల్లా అధికారులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కృత్రిమ మేధ) తో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు




**గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**క ృత్రిమ మేద ( ఏఐ)తో భవిష్యత్తులో గలనీయమైన మార్పులు రానున్నాయని వక్తలు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఏఐసీటిఈ సహకారంతో " డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ వారి ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ,ట్రెండ్స్, ఛాలెంజస్, ఆపర్చునిటీస్" అనే అంశంపై కళాశాల కరస్పాండెంట్ కే.సీ హరి కుమార్ అధ్యక్షతన రెండు రోజుల జాతీయ సదస్సు (నేషనల్ కానారేన్స్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,(వక్తలుగా) వరంగల్ నిట్ కళాశాల ప్రొఫెసర్ ఈ .సురేష్ బాబు ,శ్రీక ృష?దేవరాయ విశ్వవిద్యాలయం సీ.డి.సీ డీన్ ప్రొఫెసర్ కె రామ గోపాల్ పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. సమాజంలో టెక్నాలజీ పాత్ర ప్రశంసనీయమని, అనేక మార్పులకు శ్రీకారం చు డుతుందని చెప్పారు. అన్ని రంగాల్లోనూ క ృత్రిమ మేధ వినియోగం విపరీతంగా పెరిగింది అన్నారు. నేటి సమాజంలో ఏ.ఐ ప్రతి రంగంలోనూ నూతన సాంకేతికత విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నత స్థానాలు ఎదగాలంటే సానుకూల వైఖరి, క్రమశిక్షణ, దేశ భక్తి ఉంటే దేన్నైనా సాధించవచ్చునని వారు తెలియజేశారు. మారుతున్న సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చు కోవాలన్నారు. రాబోయే సాంకేతిక విప్లవానికి ఇప్పటినుంచే సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక సవాళ్లకు అవసర మైన నైపుణ్యాలను, విద్యార్థు లకు అందించడానికి తమ కళాశాల సిద్ధంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ కే.సి హరికుమార్ అన్నారు. మారుతున్న కాలానికి అను గుణంగా విద్యారంగం లోనూ మార్పులు వస్తున్నా యని, ఏఐతో నైపుణ్యం సాధించిన వారికే భవిష్యత్తు లో మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. విషయ పరిజ్ఞానం పంచుకు నేందుకు ఇటువంటి వేదికలు చక్కగా ఉపయో గపడతాయన్నారు. క ృత్రిమ మేదతో ఉపయోగాలను సదస్సులో నిపుణులు వివరించారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు, పేపర్ ప్రజెంటేషన్ చేశారు. పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి సుమారుగా 15 మంది విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, ఎస్ .కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ సురేష్ బాబు ,కంప్యూటర్ విభాగం అధిపతి డాక్టర్ నటరాజ్ అధ్యాపకులు పి గోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామ పాఠశాలలో తరగతి గదుల కొరత.

చెట్లు కింద పిల్లలకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులు.

పాఠశాల దుస్థితిని గమనించని ప్రభుత్వం,నేడు పాఠశాలకు ఒక సామాన్యుడి సాయం.

విద్యార్థులకు సొంత నిధులతో రేకుల షెడ్డు నిర్మించిన...బ్యాంకు ఉద్యోగి లోకేష్.

కొత్తూరు గ్రామ పాఠశాలకు సుమారు 40 వేలు రూపాయల ఖర్చుతో షెడ్డు నిర్మాణం.

మానవత్వాన్ని చాటుకున్న బ్యాంక్ ఉద్యోగి లోకేష్,తోటి మిత్రులు.





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామ పాఠశాలలో తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులకు ఆరుబయట చెట్లు కింద తరగతులు నిర్వహించే పరిస్థితి.నెలకొంది.విద్యార్థులకు ఎండకు మరియు వర్షం వచ్చిన చాలా ఇబ్బంది పడే పరిస్థితి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్ గారు తన మిత్రులైన బ్యాంకు ఉద్యోగి లోకేష్ గారిని సంప్రదించి వారి పాఠశాల స్థితిగతులను,వారి పిల్లలు పడుతున్న ఇబ్బందులను లోకేష్ కు తెలపగా వెంటనే ఆ పిల్లల కోసం తన వంతు సాయంగా సుమారు 40వేల రూపాయలుతో రేకుల షెడ్డు ను లోకేష్ మిత్రులైన సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఒంటిమిద్ది నాగరాజు,మరియు గరుడాపురం విజయ్ సహకారంతో నిర్మిహించారు.ఈరోజు కొత్తూరు పాఠశాల యందు దాత బ్యాంకు ఉద్యోగి లోకేష్ మరియు వారి మిత్రులను వారి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో వారి సేవలు ఘనంగా కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్%వీజ% ఛైర్మన్ గోవిందప్ప ఉపాధ్యాయులు అలివేలుమంగ,మల్లారెడ్డి,రామాంజనేయులు, క ృష?,శివాసినీ బాయ్అదేవిధంగా లోకేష్ మిత్రులైన ఒంటిమిద్దె నాగరాజ్,గరుడాపురం విజయ్,టీచర్ మంజునాథ్ యాదవ్,చైతన్య,శ్రీనాథ్ చౌదరి,ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని పైచదువుల కోసం సాయం అందించిన..ఉద్యోగి లోకేష్.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పరిధిలోని దొడగట్ట గ్రామంలో నివాసం ఉంటున్న బేరీల చరిత కు 8 సంవత్సరాల క్రితం వాళ్ళ నాన్న క్యాన్సర్ వ్యాధితో మరణించడంతో,ఆనాటి నుండి వాళ్ళ అమ్మ తన ముగ్గురు కూతుర్లను,కొడుకుని పోషిస్తూ కుటుంబ భారాన్ని మీద వేసుకుని దినసరి కూలిగా జీవనం సాగిస్తూ ఉంది.వారిలో మొదటి అమ్మాయి బేరీల చరిత చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనపరుస్తూ 10వ తరగతిలో 405 మార్కులు సాధించిఇంటర్మీడియెట్ లో (బైపీసీ) గ్రూపులో 833 మార్కులతో సాధించింది.ఆ క్రమంలోనే ఇటీవలే ల్యాబ్ టెక్నీషియన్ నందు సీటు వచ్చిన కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంట్లోనే ఉన్న విషయం దొడగట్ట గ్రామస్తుల ద్వారా తెలుసుకుని ఆ అమ్మాయి పైచదువుల నిమిత్తం యూనియన్ బ్యాంక్ ఉద్యోగి లోకేష్ 15,000,ఉపాధ్యాయుడు సాయిరాం 5000,ఆధ్వర్యంలో మొత్తం 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అలాగే భవిష్యత్తులో కూడా ఏ విధమైన సహకారం కావాలన్న అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజునాథ్,నరహరి,పోలీస్ రాజేష్,%=ఖ% టీచర హనుమంతప్ప,చైతన్య,హర్ష,ఉమ,సాయి,దొడగట్ట గంగన్న,తిమ్మరాజు ,దొనతిమ్మ,స్కూల్ ఛైర్మెన్ లక్ష్మన్న, భాస్కర్ రెడ్డి మహేష్తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల జలాశయంలో 74.886 టి.ఎం.సి ల నీరు నిల్వ...

-ఇన్ ఫ్లో :5494క్యూసెక్కులు -ఔట్ ఫ్లో 4950 క్యూసెక్కులు





**అనంతసాగరం డిసెంబర్ 19,ప్రజా జ్యోతి న్యూస్ :**సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం 5494 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.జలాశయం పూర్తి సామర్థ్యం 77.988 టి.ఎం.సి లు కాగా ప్రస్తుతం జలాశయంలో 74.886 టి.ఎం.సి ల నీరు నిల్వ ఉంది.జలాశయం నుంచి ఉత్తర కాలువకు 100 క్యూసెక్కుల నీరు,దక్షిణ కాలువకు 2200 క్యూసెక్కుల నీరు, పవర టన్నెల్ కు 2600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు..

# తుగ్గలి వైయస్సార్ సిపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వైయస్సార్సీపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి



**తుగ్గలి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** వైయస్సార్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం 9.00 గంటలకు వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో తుగ్గలి లో నిర్వహించనున్నారని వైయస్సార్ సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం,శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కావున మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభి మానులు, పాత్రికేయులు, అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ప్రాతికేయ మిత్రులకు వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రెడ్డి మరియుఎం మోహన్ రెడ్డివైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిఎం చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి విభాగపు తాలూకా ఐటీ అధ్యక్షులు తెలిపారు.

# రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసేన్ భాషా ఆధ్వర్యంలో ఏపీ సీఎంచిత్రపటానికి పాలాభిషేకం



**గుత్తి డిసెంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :** చంద్రబాబు నాయుడు గారు 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ముస్లిం మైనారిటీలకు హజ్ యాత్ర వెళ్లే ముస్లింల కొరకు 100000 లక్ష రూపాయలు సాంక్షన్ చేయడం జరిగినది ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసేన్ భాషా ఆధ్వర్యంలో సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గుత్తికి చెందిన నిజాముద్దీన్ అనంతపురం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రేపు వైయస్ జగన్ జన్మదినం సందరరేగా వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా రేపు (ఆదివారం) ఉదయం 09:00గం.లకి గుంతకల్లు పట్టణంలోని పాత గుంతకల్లు మస్తాన్ వలి దర్గా నుండి మెయిన్ రోడ్డు మీదగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాబిలింగేశ్వర బాబు (చిన్నబాబు) ఆధ్వర్యం లో భారీ బైక్ ర్యాలీ మరియు కేక్ కటింగ్ మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ, వార్డ్ కౌన్సిలర్లు, ఎంపీటీసీ,జడ్పిటిసి లు, గ్రామ సర్పంచులు, పట్టణ,మండల, గ్రామ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, ముఖ్య నాయకు లు, కార్యకర్తలు, మహిళా నాయకులు,అభిమానులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) పిలుపునిచ్చారు.ర్యాలీ అనంతరం గుంతకల్లు పట్టణం పాత బస్టాండ్ నందు గల గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) కార్యాలయం నందు మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనాలు విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# విజయ పాల డైరీ లో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భూమా జగత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** నంద్యాలలోని విజయ పాల డైరీ లో టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం తాను ప్రెసిడెంట్ గా వేసిన సొసైటీ రద్దు ఈనెల 19వ తారీఖున ఎక్స్ప్లనేషన్ ఇవ్వాలని మీరు ఇల్లీగల్ గా వేశారంటూ నోటీసులు ఇవ్వడం జరిగింది, నేను దానికి క్లారిటీ ఇవ్వడానికి వస్తే ఇక్కడ ఎవరూ లేరు అని భూమా జగత్ రెడ్డి వివరణ అడగడం జరిగింది.ప్రెసిడెంట్ గా తాను వేసిన సొసైటీ ఎలా రద్దు చేస్తారు, ఇప్పుడు చైర్మన్ మరియు డైరెక్టర్లు మీరు ఎలా ఎన్నుకుంటారని నేను ప్రశ్నించడానికి వస్తే ఇక్కడ చూస్తే ఎవరూ లేరు, ఏదో త్రీ మెన్ కమిటీ అంటూ నన్ను ఒక రూమ్ లో కూర్చోబెట్టారు, నాకు నోటీసులు ఇచ్చి నేను మాట్లాడానికి వస్తే నాతో మాట్లాడే ధైర్యం కూడా మీకు లేనప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు అని భూమా జగత్ ప్రశ్నించడం జరిగింది.విజయ డైరీలో మీరు ఎన్నో అక్రమాలు చేస్తున్నారు టిడిపి పార్టీకి సంబంధించిన వారైతే, వారి సొసైటీలు రద్దు చేయడం వారిని ఇబ్బదులకు గురించేయడం ఎన్నో అక్రమాలు చేస్తున్నారని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. పాల డైరీ కి సంబంధించిన ఉద్యోగస్తులు బయట ధర్నాకు కూర్చోవడం జరిగిందని, వారిని కూడా మీరు ఎంతో ఇబ్బందులు గురి చేసారు అని, ఏదైనా చేయాలనుకుంటే ప్రెసిడెంట్ మీద చూపించండి కానీ అనవసరంగా రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# టిడిపి నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** ఆళ్లగడ్డ పట్టణం ఆచారి కాలానికి చెందిన టీడీపీ నాయకుడు సుభాష్ కుమార్తె గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మ ృతి చెందడం జరిగింది, ఆరోజు అందుబాటులో లేనందున శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లవేళలా తాను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

### టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా పోరుమామిళ్ల మండల కేంద్రంలో బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారి ఆధ్వర్యంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. మంచినీరు, రోడ్లు, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను క్షుణ?ంగా పరిశీలించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులపై రితేష్ రెడ్డి గారు అక్కడికక్కడే స్పందించారు. కార్యక్రమంలో పాల్గొన్న %వీఁణూ, =×%, ఎలక్ట్రికల్ ఏడీ (%ూణ%) మరియు ఇతర శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రితేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకత్వానికి చెప్పుకునేలా ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గార్ల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు వారాలు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.పై కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ ఎల్.పి. కృషా?రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు అరవ శ్రీనివాసులు, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్కా సాయి సునీల్, 21వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చాన్ భాష, 26వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, టిడిపి నాయకులు వడ్లమూడి రమేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్



**బద్వేల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక పురపాలక పరిధిలోని మడకలవారిపల్లె లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా కమీషనర్ మాట్లాడుతూ నీరు నిల్వ వుండే పాత డ్రమ్ములు, పాత టైర్లు వుంటే తక్షణమే తొలగించుకోవాలని తెలిపారు.పాత టైర్లు బయట వేయడం ద్వారా అందులో నీరు నిల్చి దోమలార్వ వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గుణ్య కారక టైగర్ దోమలు ఉత్పత్తి అవుతాయని తద్వారా డెంగ్యూ, చికెన్ గున్య లాంటి జ్వరాలు వ్యాప్తి చెంది ప్రజారోగ్యాన్ని నష్టం కలుగుతుంది. కావున పాత టైర్ లు బద్వేల్ పట్టణంలో ఎక్కడ ఉన్న తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గారితో పాటు ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య, హెల్త్ సెక్రెటరీ లు మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవం నిర్వహించిన ప్రజా సంఘాలు

### స్వతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

### రాంప్రసాద్ బిస్మిల్ - అషాక్ కుల్లా ఖాన్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి - ప్రజా సంఘాల డిమాండ్




**బద్వేల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వతంత్ర సమరయోధులు రాంప్రసాద్ బిస్మిల్ - అషాఖ్ కుల్లా ఖాన్ లా 98 వ వర్ధంతి ఆవాజ్ కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథులుగా వచ్చేసిన ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి,చాంద్ బాషా,ఆర్యవైశ్య వర్తక సంఘం బద్వేల్ పట్టణ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మహానీయుల ఆశయ సాధన వ్యవస్థాపకులు బద్వేల్ గురుమూర్తి ,బద్దల కళా పీఠం అధ్యక్షులు సాంబశివ రెడ్డి, మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి మాత ృభూమిని విముక్తి చేయాలని తపన ఇరువురికి ఏర్పడింది ఇరువురు చదువుని మధ్యలోనే స్వస్తి పలికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించాలని హిందుస్థాన్ పబ్లికేషన్ అనే సంస్థలో చేరి జాతీయోద్యమ చరిత్రలో ఉత్తేజ పూరితమ్కె నారు ,భారత ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసి ఆ ఖజానాను బ్రిటిష్ అధికారులు తమ దేశమునకు తీసుకుని వెళ్లే దానికి సిద్ధం కాగా ఈ ఖజానా భారత ప్రజల నుండి పీడించి వసూలు చేసినారు అని ఇది భారత ప్రజలకే చెందాలని కొంతమంది విప్లవకారులు మొండి పట్టు పట్టారు కాకోరి రైలు సంఘటన' బిస్మిల్ నాయకత్వంలో జరిగింది. ఈ సంఘటనలో పాల్గొనడం అషాఖుల్లా ఖాన్‌కు ఇష్టం లేదు. బాల్య థలో ఉన్న విప్లవోద్యమానికి ఇది గొడ్డలిపెట్టు కాగలదని ఆయన తన సహచరులకు, నాయకుడు బిస్మిల్‌కు నచ్చచెప్పేందుకు ప్రయత్నం చేశాడు. అత్యధికుల అభిప్రాయాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాది అఫాఖుల్లా చివరకు ఉమ్మడి నిర?యాన్ని అంగీకరించక తప్పలేదు. కాకోరి రైలు సంఘటన నేరభారాన్ని, ఆ నేర బాధ్యతను పూర్తిగా తాను స్వీకరిస్తూ ఒప్పుకోవడం జరిగింది,అషాక్-బిస్మిల్ మిత్ర ద్వయం మాత ృభూమి విముక్తి పోరాటంలో కలసి మెలసి పాల్గొనటం మాత్రమే కాకు ండా కంటక ప్రాయమ్కెన ఆ మార్గంలో ఎదురైన అన్ని కష్ట నష్టాలతోపాటు చివరకు ఉరిశిక్షలను కూడా సంతోషంగా స్వీకరించి చిరస్మరణీయులయ్యారు. చివరి రోజుల్లో కూడా మత ప్రసక్తి లేకుండా భారతీయులంతా కలసిమెలసి ఉండాల్సిందిగా అషాఖుల్లా ఖాన్ ప్రజలను కోరారు. 1927 డిసెంబరు 19న ఆయనను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాదు జైలులో ఉరి తీస్తారనగా, డిసెంబరు 16న జైలు నుండి దేశవాసులను ఉద్దేశిస్తూ ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో, 'భారతదేశ సోదరులారా మీరు ఏ మతానికి, సంప్రదాయానికి చెందిన వారైనా సరే, దేశసేవలో కృషిచేయండి. వ ృధాగా పరస్పరం కలహించకండి. అన్ని పనులూ ఒకే లక్ష్యాన్ని సాధించేందుకు సాధనాలు. అలాంటప్పుడు ఈ వ్యర్థపు కోట్లాటలూ, కుమ్ములాటలు ఎందుకు ఐకమత్యంతో దేశంలోని దొరతనాన్ని ఎదిరించి స్వతంత్రం తీసుకొని రావాలన్నారు చివరగా అందరికి నా సలాం. భారతదేశం స్వతంత్రమగుగాక. నా సోదరులు సుఖంగా ఉందురు గాక అంటూ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు,చివరకు నేటి దినం ఫైజా బాదు జైల్లో ఇద్దరికీ ఉరిశిక్ష విధించారు,వీరు చేసిన త్యాగాలను చరిత్రను ప్రభుత్వం, విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్, అబ్దుల్ సత్తార్ ఎస్,అన్వర్ భాష , సిఐటియు జిల్లా కార్యదర్శి కె, శ్రీనివాసులు , ఎన్, గేంద్రబాబు, ఎం, కొండయ్య , వ ృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కార్యదర్శి జి, నాగార్జున ,కెవిపిఎస్ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్, రాయప్ప ,దళిత సంఘం నాయకులు కె, మురళి, టెలిఫోన్ బాలయ్య , ముస్లిం నాయకులు సలీం మౌలానా, అంజాద్ రఫీ , ఆవాజ్ నాయకులు ఎస్ రహీం ,కేబి రసూల్ ఖాజా గౌస్ ,అల్లా బకాష్ ,షావలి ,కమల్ భాష , ప్రభాస్ , నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# బల్లెం రోశయ్య- అన్నపూర్ణమ్మ దంపతులకు ఘన సత్కారం..!!

### రోశయ్య దంపతులను సన్మానించిన నూతక్కి రాంప్రసాద్-రాజేంద్ర దేవి దంపతులు..!!




**జి.కొండూరు:( డిసెంబర్ 19, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గడ్డమణుగు గ్రామానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పనిచేసిన ప్రముఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (ఈ ఎన్ సి) బల్లెం రోశయ్య-అన్నపూర?మ్మ దంపతులను వారి కుటుంబ ఆత్మీయులు గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నూతక్కి రాంప్రసాద్-రాజేంద్ర దేవి దంపతులు శుక్రవారం ఘనంగా సత్కరించారు.తమ స్వగ్రామమైన గడ్డమణుగు గ్రామానికి విచ్చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బల్లెం రోశయ్య -అన్నపూర?మ్మ దంపతులను నూతక్కి రాంప్రసాద్-రాజేంద్ర దేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. సాగునీటి ప్రాజెక్ట్ లు, కాలువల నిర్వహణలో బల్లెం రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు అందించి న అరుదైన సేవలను రాంప్రసాద్ కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని ఓ మారుమూల ఉన్న గడ్డమణుగు గ్రామానికి చెందిన బల్లెం రోశయ్య తమ ప్రాథమిక విద్యను గడ్డమణుగు గ్రామంలోనే పూర్తి చేశారు. అక్కడి నుంచి జి.కొండూరు హైస్కూల్ లో పదో తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ విజయవాడ లయోలా లో చదివారు .అనంతరం కాకినాడ రంగరాయి కాలేజీలో ఉన్నత విద్య బిఈ కోర్స్ పూర్తి చేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం పొందారు.ఇంజనీరుగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో సలహాలు ఇచ్చే స్థాయికి ఎరిగారు. చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ 1996లో ఉద్యోగ విరమణ చేశారు.బల్లెం రోశయ్య సుమారు 70 ఏళ్ల పాటు సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో విశేష సేవలు అందించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనూ సాగునీటి ప్రాజెక్టు నిర్వహణలో సలహాదారుగా వ్యవహరించారు.ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఆయన రైతాంగ సేవలను ద ృష్టిలో పెట్టుకొని తన సేవలు రాష్ట్రానికి అందించారు. పోలవరం ప్రాజెక్ట్, పోతిరెడ్డిపాడు, బనకచర్ల, పులిచింతల, పట్టిసీమ,వెలుగోడు, తెలుగు గంగ వంటి ముఖ్యమైన ప్రాజెక్ట్ ల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించారు.ప్రాజెక్టుల నిర్వహణలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బల్లెం రోశయ్య తన అనుభవాలను పంచుకున్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం యందు నిరసన

### ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు




**గుత్తి డిసెంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 2005 ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కి జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలని గుత్తి సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం మల్లేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా మండల కార్యదర్శి నిర్మల,మల్లేష్ మాట్లాడుతూ గత 2 దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు పేదలకు ఆత్మస్వర్ధాన్ని ఇస్తూ ఆర్థిక సోలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుంచి స్వతంత్రను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి ఆ స్థానంలో వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ మరియు ఆధివిక మిషన్ గ్రామ బిల్లు 2025 నీ గుత్తి సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. కావున కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు విషయంలో పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం. మల్లేష్,మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు, ఉన్నూరమ్మ, జయమ్మ,రమేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి




**బద్వేల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటు అయిన తర్వాత రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఏదైనా సమావేశం నిర్వహించుకోవాలంటే సొంత భవనాలు లేనటువంటి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఇబ్బందులు పడుతున్నారని ఏదైనా మాట్లాడుకోవాలంటే ఏదైనా సమస్య పట్ల ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం వస్తే వివిధ ప్రవేటు కార్యాలయాల్లో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పత్రికా ప్రకటనలు నిర్వహించుకుంటా ఉన్నారు మీడియా మిత్రులు కలిసి కూర్చొని మాట్లాడుకోవాలి అన్న వారికి ఏదైనా సమస్య వస్తే మాట్లాడుకుని చర్చించుకోవడం కోసం మీడియా మిత్రులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిని బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు ఒక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి అన్ని పార్టీలు ప్రజాసంఘాల వారికి మీడియా మిత్రులకు సహరించిన వారవుతారని తక్షణమే అధికారులు ఈ అంశంపై ఆలోచించి నిర్ణయం తీసుకొని బద్వేల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని అందుకు బద్వేల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు నిండుగా ఉన్నాయని అధికారులు ఆలోచిస్తే ఇది సమస్య కాదని ఆయన అన్నారు అధికారులు తక్షణం దీనిపైన ఒక నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కోసం పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం డి హెచ్ పి ఎస్ నాయకులు రవన. చంద్ర రమణ.తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ గౌరవం మరియు,మత స్వేఛను ఉల్లంఘించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ క్షమాపణ చేప్పలి

## బీహార్ రాష్ట్రం పాట్నాల్లో మహిళ ఆయుష్ వైద్యురాలు డాక్టర్ నుస్రత్ పర్వీన్ ముస్లిం మైనార్టీ అమ్మాయి హీజాబ్ (నిఖాబ్, ముసుగు) ను తొలగించడం దాన్ని సీపీఐ పార్టీ,ముస్లిం మైనార్టీ లు గా కండిస్తున్నా




**గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** పట్టణంలో బి.టి పక్కిరప్ప భవనం నందు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ సహాయ కార్యాదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షణ వర్గం ఆధ్వర్యంలో సెక్యులర్ భారతదేశంలో వివిధ కట్టు,బొట్లు ఉన్న సాంప్రదా యాలను గౌరవించాలి అని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, సీపీఐ రాష్ట్ర సమితి సబ్యులు బి.గోవిందు,ఖాజి రజాక్ పిర్,అడిసినల్ ఖాజి సత్తర్ సాబ్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ. సహాయ కార్యదర్శి ఫిరోజ్ కాన్,అంజిమాన్ కమిటీ వల్లీ భాషా, జె.ఏ.సి కమిటీ సదామ్,ఇమామ్ మవ్జాన్ కమిటీ సెకరెట్రి సీఎం.ఫిరోజ్, జనజగన కమిటీ శ%శీ%సుద్దిన్, కుతుబ్బున్ ముస్లిం కమిటీ రఫీ, హెచ్ కే జి ఎన్ ప్రెసిడెంట్ మాలిక్ భాషా పాల్గొని మాట్లాడుతూ మూడు రోజుల క్రితం,బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ డిసెంబర్ 16,2025 పాట్నాలో జరిగిన ప్రజా నియామక లేక పంపిణీ కార్యక్రమంలో మహిళా వైద్యురాలు డాక్టర్ నుస్రత్ పర్వీన్ హీజాబ్ (నిఖాబ్, ముసుగు) ను 1000, మందికి పైగా కొత్తగా నియమాతులైన ఆయుష్ వైద్యులకు ప్రజా నియామక లేఖలు పంపిణీ చేసే అధికారిక కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ ఆయన వద్దకు వచ్చినప్పుడు ఆయన ఆమె మొఖం కవచం వైపు సైగ చేస్తూ దాని గురించి అడుగు తూ ఆమె హీజాబ్ ను కిందకు లాగడం చాలా సిగ్గు చేటు ఆమె ఇజాబ్ ధరించర్రీన్ని బురూక ధరించర్ని అడ్డు పెట డానికి ఎవ్వరు కనుకోలేదు వాళ్ళ సాంప్రాదాయం వాళ్ల పద్ధిలో ఆచారం కాబటి దాన్ని మీరు కొంత మంది వివిధ మతాలో, వివిధ భాషలో,వివిధ వేశాల లో, ఉంటారు వారి యొక్క సాప్రాదాయలను మీరు గౌరవించాలి అంతే కాకుండా మీరు దేశం లో వున్నటివంటి ముస్లిం ,హిందూ,క్రిస్టైన్ ,మత విబజనకు స ృష్టి తీసుకోన్ని రావాలన్ని అనుకున్నారా మన సెకులర్ భారత దేశంలో వివిధ కట్టు,బోట్లు ఉన్న సాప్రాదాయలను గౌరవంచా లి మరియు మత స్వేఛనే, అదేవిధంగా మరియు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన అని ముద్ర వేయడం ముఖ్యంగా గౌరవం సమ్మతి మరియు మత స్వేఛకే సంబం ధించిన ఉల్లంగించినటి వంటి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా ఉన్నటువంటి ముస్లిమ్స్ మైనార్టీ మహిళలకు క్షమాపణ చెప్పిలి అన్ని సీపీఐ పార్టీగా,ముస్లిం మైనార్టీ నాయకులు గా తీవ్రంగా ఖండిస్తున్నా.అదే విధంగా ఈ రోజు స్వతంత్ర పోరాటం కోసం పోరాడిన ముస్లిం మైనార్టీస్ యేదులను (పండిత్ బిస్మెల్, అస్పదులా ఖాన్) ను ఉరితీసి న రోజు కావున వాళ్లకి సీపీఐ పార్టీ కార్యాలయము నందు మ్మ ృతు వీరులకు సంతాప%శీ% తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి పి.రాముడాయల్, ఎ ఐ టి యు సి మండల కార్యదర్శి ఈశ్వరయ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుళ్ళాయప,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజినే యులు లో మైనార్టీ నాయకు లు ఫ్రూట్ మస్తాన్,మాబు, కలీల్(వైయస్సార్),నూర్నిజామ్,మహబూబ్,ఆలీమావాజ్,ఎం. ఎం.రహీమాన్, నభి,ఆర్జీడీ భాషా,మౌలా, బషీద్, జెసిబి. చా%శీ%దు (కౌన్సిల ర్), గుత్తి భాషా, దౌలా, ఉమ్మర్ భాష, ఆసిఫ్, ఆరీఫ్,అవాజ్ కమిటి అబుదుల్లా,అత్తర్ బాషా, ఆర్టీసీ రిటైడ్ ఎంప్లేయి వల్లీ, సీమెంట్ వల్లి, కాంగ్రెస్ నాయకులు రామచంద్ర,నర్సన తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, మానవ జీవితంలో ప్రతిఒక్కరూ ఐక్యత, ప్రేమ, దయతో నిజాయితీగా జీవించడమే క్రీస్తు బోధనల సారాంశం







## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.

**డిసెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు- హైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, త్యాగం, మానవ సేవకు ప్రతీక అని అన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సోదరభావం, సేవా భావం సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతాయని తెలిపారు. అన్ని మతాలు, వర్గాల మధ్య పరస్పర గౌరవం నెలకొనాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు.రాబోయే క్రిస్మస్ పండుగ జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ప్రత్యేకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

### సహోదర లాలనం, సమాధానపాలనం యేసుక్రీస్తు జననం ప్రధాన సందేశాలు : బిషప్

బిషప్ మోస్ట్ రెవ. పిల్లి ఆంథోని దాస్ మాట్లాడుతూ మహోన్నతుడు, మహనీయుడు ఒక మానవుడిగా జన్మించిన పర్వదినం క్రిస్మస్ అని, ప్రభువు యేసు గొప్పతనాన్ని వివరించారు. సహోదర లాలనం, సమాధానపాలనం బాల యేసు జననం ముఖ్య లక్ష్యాలని తెలిపారు. ఇతరులకు ఆనందాన్ని కలిగిస్తూ పరోపకారం చేయడం క్రీస్తుపై ఉన్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శమని చెప్పారు. మనమంతా మతసామరస్యం, మత స్వేఛ్ఛ కలిగి ఒకే కుటుంబంగా కలిసిమెలిసి జీవించాలన్నది క్రీస్తు బోధనల సారాంశం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై, ప్రభుత్వంపై యేసు ప్రభువు దీవెనలు వుండాలని, నిధులు, వనరులు సమకూరి రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ఆయన ప్రభువును ప్రార్థించారు.తొలుత క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించి కలెక్టర్, పాస్టర్లు ప్రీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రీస్తు జననం, ప్రాముఖ్యతపై ఆలపించిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. తదుపరి పలువురు పాస్టర్లు క్రీస్తు జనన విశేషాలను, క్రీస్తు బోధనలను తమ ప్రస ంగాల్లో వివరించారు. కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ సం దేశాన్ని చాటిచెప్పారు. అనంతరం అతిథుల చేతులు మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్ల విజ్ఞప్తి మేరకు నెల్లూరు నగరంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి, పాస్టర్ల గౌరవ వేతనం మంజూరు మొదలైన అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటి నుంచే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రఘు, వివిధ సంఘాల పాస్టర్లు దయాసాగర్, ఎలీషాకుమార్, సురేంద్ర బాబు, శోభన్‌బాబు, బర్నబాస్, ఉదయ్ కుమార్, స్టీఫెన్, డేనియల్, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆదరణ పొందాలంటే ప్రజలకు మంచి చేయాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే కుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 8,9వ వార్డులలో ప్రజా సమస్యల నిమిత్తం 9వ సచివాలయం లో ఎమ్మెల్యే గుమ్ములూరు జయరాం ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా 8 మరియు 9 వార్డు ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగింది. వాటి పరిష్కారం కొరకు ఇక్కడే పరిష్కారమయ్యే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. దీర్ఘకాలిక సమస్య లను పార్టీ కేంద్ర కార్యాలయా నికి పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు, మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమా న్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకొని మీ సమస్య లను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మరియు సింగిల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు,పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, మరియు ప్రధాన కార్యదర్శి ఫజులు మరియు కూటమి నాయకులు, కార్యక రతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి.. ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:( డిసెంబర్ 19, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వర రావు):** మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్లతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడు తూ. ..కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు వెల్లడించారు.అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పాలకవర్గం వార్డులలో పర్యటిస్తూ స్ఫూర్తితోదాయ సేవలు అందిస్తున్నారని తెలిపారు.అలాగే త్వరలోనే ఇంటింటికీ నీటి కుళాయి పథకం పనులు కూడా ప్రారంభిస్తారన్నారు. రైల్వేస్టేషన్ రోడ్డు అభివృద్ధి పనులు కూడా పూర్తి అయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి కూడా నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి..డిఎస్పీ కె.వేణుగోపాల్






**ఆత్మకూరు ఆర్.సి. ఇంచార్జ్, డిసెంబర్ 19,ప్రజా జ్యోతి న్యూస్ :** ఏ ఎస్ పేట పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి కె.వేణుగోపాల్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.ఏ ఎస్ పేట ప్రముఖ యాత్ర స్థలం కావడంతో దర్గా వద్ద ఎటువంటి సమస్యలు ఎత్తకుండా ప్రత్యేక సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజలకు సూచనలు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మత్తు పదార్థాల విక్రయాల మీద ప్రత్యేక తనిఖీ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగం సి.ఐ శ్రీనివాసులు రెడ్డి , స్థానిక ఎస్ఐ సైదులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా డిఎస్పి గారికి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు..

# పల్స్ పోలియో మనందరి బాధ్యత - మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య




**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ఈ నెల 21తేది ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమం లో మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టినబిడ్డ నుండి 5సం వత్సరాలలోపు పిల్లలకు అందరికి రెండు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిస్తూ ను కాపాడాలన్నారు. పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు.అనంతరం పురవీదుల్లో ర్యాలీ చేయడం జరి గినది. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఆర్ డి ఎస్ అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి , డి హెచ్ ఇ ఓ శోభ రాణి హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి మరియు అంగన్వాడీ, ఆషా లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మేయర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ మేయర్ ఛాంబర్ లో కమిషనర్ తో పాటు అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం



**డిసెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో కమిషనర్ తో పాటు అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్క అధికారి మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలు వారికి సంబంధించిన ఆదాయ మార్గాలలో మరింత ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడాలని సూచించారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలలో దుబారా ఖర్చులు తగ్గించి, కార్పొరేషన్ వనరులు వృధా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ పథకాల అమలు ద్వారా రాబడిని పెంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని వివరించారు. మొండి బకాయి లకు సంబంధించిన ఆస్తిపన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులను వసూలు చేసేందుకు లోక్ అదాలత్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నామని కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం!




**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శుక్రవారం ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "ప్రజా దర్బార్" నిర్వహించి ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ త్వరితగతిన పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడటం ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం మా ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో విరివిగా నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ గా నూర్ మహమ్మద్ బాధ్యతలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గ నూర్ మహమ్మద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న షుక్ బాబు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతిపై రాజంపేటకు బదిలీ అయ్యారు . ఆయన స్థానంలో నంద్యాల డివిజన్ పిఆర్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న నూర్ మహమ్మద్ కు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించి రుద్రవరం మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# జి. కొండూరులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...!!



**జి.కొండూరు:( డిసెంబర్ 19, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంజి.కొండూరు మండలపాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి స్థానిక గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. పలు గ్రామాల నుంచి ,సంఘాల నుంచి 250 మంది సేవకులు సంఘ విశ్వాసులతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం రెవరెండ్ స్టీఫెన్ జార్జ్ , డాక్టర్ టీ .ప్రభు కుమార్ రఫా హాస్పిటల్ విజయవాడ దైవజనులు పాల్గొని వాక్యం చేత సేవకులను బలపరిచారు, సమాజంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు క్రైస్తవులకు కళ్యాణ వేదిక లేక పోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది కొంత స్థలాన్ని జి కొండూరు ఫెలోషిప్ తరఫున కళ్యాణ వేదిక, కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవటానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని, గ్రామాల్లో 10 నుండి 15 కుటుంబాలతో సేవ చేస్తూ మందిరాలు కట్టుకుంటున్న సేవకులకు గ్రామ సచివాలయం పంచాయతీల ద్వారా పర్మిషన్లు ఇప్పించాలని వారి సమస్యకు పరిష్కారం చూపించాలని, క్రైస్తవ స్మశాన వాటిక లకు చుట్టూ తా ప్రహరీ గోడలు నిర్మించాలని,చేతి పంపు లు అనేక సమస్యల గురించి ఫెలోషిప్ కమిటీ నాయకులకు అధికారులకు తెలియపరిచారు. అనంతరం 2026వ సంవత్సరపు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేములకొండ వెంకటేశ్వరరావు , వేములకొండ తిరుపతి రావు గారు, వేములకొండ రాంబాబు , అంకేం సురేష్ , అంకేం ఇందిరా ప్రియదర్శిని , గరికపాటి జైపాల్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు ఎన్ అబ్రహం, జి రమేష్, ఏం సామ్యేల్, యు మోహన్ రావు , వై నిఖిల్, ఫెలోషిప్ నూతన కమిటీ. ప్రెసిడెంట్ ఎన్ మెషక్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం కనకారావు, జనరల్ సెక్రెటరీ ఏ విజయ్ బాబు, ట్రెజరర్ జి డానియల్, జాన్ సెక్రెటరీ ఎన్ ఏసుదాసు, కార్యవర్గ సభ్యులు చిరంజీవి కుమార్ స్టీఫెన్ పాల్గొని ఘనంగా జరిగించారు.

# సాయుధ దళాల పతాక నిధి విరాళాల్లో బాపట్ల జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్రస్థానం




**బాపట్ల డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** సాయుధ దళాల పట్ల ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత బలపరిచే దిశగా బాపట్ల జిల్లా మరోసారి రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న నిర్వహించే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి అత్యధిక విరాళాలు సేకరించినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఐఏఎస్‌కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. శుక్రవారం ఉదయం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో నిర్వహించిన సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ అవార్డును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. సాయుధ దళాల శౌర్యం, విధి పట్ల అంకితభావం, అత్యున్నత నైపుణ్యానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. బాపట్ల జిల్లాలో పతాక దినోత్సవ నిధి సేకరణలో ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజల సమిష్టి సహకారంతో విశేష స్పందన లభించిందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు విరాళాల సేకరణలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ అవార్డు బాపట్ల జిల్లాకు గర్వకారణమని, సాయుధ దళాల పట్ల జిల్లా ప్రజల బాధ్యతాభావానికి ఇది నిదర్శనమని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో బాపట్ల జిల్లా ముందుండాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# భవ్య యాజమాన్యం 104 ఎం. ఎం.యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19:** భవ్య యాజమాన్యం 104 ఎం ఎం యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం ప్రశాంత్ , పైలట్ రవి శేఖర్ కోరారు. శుక్రవారం సమస్యల పరిష్కరించాలని కోరుతూ రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియజేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేసుకుంటూ డ్యూటీ ఎక్కించాలి 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 104 ఉద్యోగులకు గతము లో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలన్నారు.పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు ప్లే స్లిప్పులు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలేదు.గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగరు, మరియు ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులు అందరికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.పైన తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు పై అధికారులు కి పంపించమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కి వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు.

# పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని కలిసిన బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు



**గుంతకల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి డిసెంబర్ 19:** శుక్రవారం బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. బేడ బుడగ జంగాల విద్యార్థు లుకు ఏ కులము సర్టిఫికెట్ లేకపోవడం, వారు పడుతున్న ఇబ్బందులు మందకృష్ణ మాదిగకు తెలియజేసి బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేసే చేశారు. మందకృష్ణ మాదిగ దానికి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రాల్లో బేడ బుడగ జంగాల సమస్య నాకు పెద్దది దీన్ని త్వరగా కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లి చేయాల న్న తపనతోనే ఉన్నానని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగను కలిసిన వారిలో జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి,తాటికొండ కొండయ్య , శిరిశాల మల్లికా ఉన్నారు.

# ఎన్నికలలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

## జలదుర్గం గ్రామం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర




**డోన్ ప్రజా జ్యోతి :** ప్యాపిలి మండలంలోని పెద్ద గ్రామమైన జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని మండల సాధన కమిటీ నాయకులు చిన్న రహీమాన్,పద్మశాలి శ్రీనివాసులు, రసూల్, నాగరాజు,చక్రాల కాజా డిమాండ్ చేశారు. శుక్రవారంఆర్డీవో కార్యాలయం ఎదుట మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ముందుగా ఈ కార్యక్రమన్ని ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు నక్కి శ్రీకాంత్ పాదయాత్రను జలదుర్గం గ్రామంలో ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం మండల సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్యాపిలి మండలం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అతిపెద్ద మండలం గా విస్తరించిందని ఈ మండలాలలోని ప్రజలు మండల కేంద్రానికి పోవాలంటే అనేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలలో ఏ చిన్న పని పడిన అక్కడికి చేరుకోవాలంటే రైతాంగం పరిస్థితి వర్ణాతీతం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలు అనంతపురం జిల్లాకు దగ్గరలో కూడా ఉన్నాయంటే ఇక్కడి ప్రజల ఇబ్బందులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని వారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలదుర్గం గ్రామ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు చిరకాల కోరిక నాకు తెలుసు అని అది జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలన్నదే అంటూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేసి ఇక్కడి ప్రజల కోరిక నెరవేరుస్తానంటూ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు.అంతేకాక ముఖ్యమంత్రి తనయుడు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా వారు కూడా హామీ ఇచ్చారని వారు తెలిపారు.కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీ నెరవేర్చడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, జిల్లాలు, మండలాల ఏర్పాటు చేసేందుకు విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో జలదుర్గం గ్రామ పేరు లేకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు చేసే పనికి పొంతనలేదని అధికారంలో ఉంటే ఒక విధంగా లేకపోతే మరో విధంగా రెండు నాలుకల ధోరణి అవలంబించడం సరైనది కాదని వారన్నారు. జలదుర్గం మండల కేంద్రంగా కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఈ గ్రామంలో 15 వేలకు పైగా జనాభా, 2900 హెక్టార్ ల భూమి, ప్రభుత్వ ఆసుపత్రి, హైస్కూల్, పోలీస్ స్టేషన్, హాస్టల్, పశు ఆసుపత్రి, బ్యాంక్, గ్రంథాలయం, పోస్టాఫీస్, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు 2, రైతు భరోసా కేంద్రాలు 2,, ఎలిమెంట్ స్కూల్ 3 ఉన్నాయనిప్రభుత్వం జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే దగ్గర సర్వే 1197 సర్వే నంబర్లో 100 ఎకరాలు మండల కార్యాలయాలకు రోడ్డుపక్కనే ప్రభుత్వ భూమి ఉన్నదని, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జయ సూర్యప్రకాశ్ రెడ్డి స్పందించి కూటమి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేసే విధంగా జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు.లేనియెడల రాబోవు రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి ద్వంద్వైఖరికి వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలను చైతన్యవంతం చేసి కలిసి వచ్చే వారితో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఏ డి ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, సీఐటీయూ కో కన్వీనర్ నాగమద్దయ్య,సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డై ఎఫ్ ఐ మండల కార్యదర్శి నక్కి హరి, సీఐటీయూ నాయకులు గౌండా హుస్సేన్ ,వడ్డే శ్రీనివాసులు, గౌండా.మధు,కేవీపీస్ నాయకులు శివ, ప్రతాప్ నాగేశ్వరావు, అవాజ్ కమిటి నాయకులు , వైసిపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, ఐద్వా మహిళా నాయకురాలు షమీమ్ బేగం, సిరిన, మాధవి ,బీబీ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వైవియూ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలు




**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహిస్తున్న 2వ ఫేస్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ లో శుక్రవారం రెండవ రోజు నిర్వహించిన చదరంగం పోటీకి వివిధ కళాశాలకు చెందిన 22 మంది పురుషులు 13 మంది మహిళలు పాల్గొన్నారు. ఎంతో ఉత్కంఠంగా జరిగిన ఈ పోటీలలో విన్నర్ గా ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి వెంకటేష్ (2వ సంవత్సరం ఈసిఈ) మొదటి బహుమతి, అఫ్జల్ (సిఎస్ఈ 3వ సంవత్సరం) యస్. ర్. .ఇంజనీరింగ్ కాలేజీ ద్వితీయ బహుమతి, 3వ బహుమతి ముస్కిన్ వల్లీ (1వ సంవత్సరం ఎం ఎస్సీ) యోగి వేమన యూనివర్సిటీ కడప నిలిచారు. అదే విధంగా గురువారం తొలి రోజు జరిగిన పోటీలలో విజయం సాధించిన జట్లకు ఫైనల్స్ నిర్వహించారు అందులో

వాలీ బాల్ మెన్స్ ..మొదటి బహుమతిబిరాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ, ప్రొద్దుటూరు, 2వ బహుమతి శ్రీ సాయి డిగ్రీ కాలేజీ, రైల్వేకోడూరు, 3వ బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట.

మహిళల వాలీబాల్... 1వ. బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొద్దుటూరు, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప.

కబడ్డీ మెన్స్ ..1వ.బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ.బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు,3వ.బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట

కబడ్డీ, మహిళలు 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప, 3వ బహుమతి వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు.

కో కో మహిళలు. 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి సిఎస్ఎస్సార్, ఎస్సార్ఆర్ఎం కాలేజీ కమలాపురం, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప

కో కో మెన్స్ 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి జీసిఎం (ఏ) కాలేజీ కడప, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప,

థగ్ ఆఫ్ వార్ మెన్స్ 1వ బహుమతి జీసిఎం (ఏ) కాలేజ్ కడప, 2వ బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట,3వ బహుమతి సిఎస్ఎస్సార్, ఎస్సార్ఆర్ఎం కాలేజీ కమలాపురం.

టగ్ ఆఫ్ వార్ మహిళలు. 1వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప, 2వ బహుమతి ఎస్.కె.ఆర్ అండ్ ఎస్ కె ఆర్ డిగ్రీ కాలేజీ కడప, 3వ బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు నిలిచారు. కాగా గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి కింద 5 వేల రూపాయలు, షీల్డ్, ప్రశంసాపత్రం అలాగే ద్వితీయ బహుమతి గా 3 వేల రూపాయలు, షీల్డ్, ప్రశంసాపత్రం, తృతీయ బహుమతి గా షీల్డ్, ప్రశంసాపత్రం లు వై. యస్. ర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య జి. జయచంద్రా రెడ్డి చేతులమీదగా క్రీడాకారులకు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికీ కూడా క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉపయోగ పడతాయని అలాగే విద్యార్థులకు సంబంధించి ముఖ్యంగా కాలేజీ అడ్మిషన్స్, ఉద్యోగాలలో ఈ క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలుపుతూ క్రీడాకారులందరు ఓటమిని ఒక్క స్పిరిట్ గా తీసుకొని మున్ముందు వచ్చే అవకాశంనీ విజయంగా మలచుకోవాలని చెపుతూ అందరికి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ కడప ఫిజికల్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు ఫిజికల్ డైరెక్టర్ ఎన్. రఘునాథ్ రెడ్డి పాల్గొనారు.

# హెల్మెట్ అనేది భారం కాదు..మన ప్రాణాలకు రక్షణ

## ఎస్ఐ కొమ్మినేని సతీష్..!!

## పినపాక లో..నో హెల్మెట్ - నో డ్రైవ్...!!



**జి.కొండూరు:( డిసెంబర్ 19, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి .నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామంలో జి.కొండూరు ఎస్ఐ కొమ్మినేని సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అలాగే తెలుగుదేశం జి. కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు తో కలిసి నో హెల్మెట్ - నో డ్రైవ్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా నే హెల్మెట్ ధరించండి...అనే ప్లే...కార్డులు పట్టుకొని గ్రామం మొత్తం తిరుగుతూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నే ఎస్ఐ కొమ్మినేని సతీష్ మాట్లాడుతూ...హెల్మెట్ అనేది భారం కాదని,మన ప్రాణాలకు రక్షణ అంతేకాకుండా మన జీవితానికి భరోసా అన్నారు.అలాగే హెల్మెట్ ధరించిన కారణంగా రోడ్డు ప్రమాదాల నుండి వాహనదారులు తమ ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని ఎస్ఐ కొమ్మినేని సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా నే మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చే నిబంధనలు, సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.అనంతరం గ్రామ ప్రధాన కూడలి వద్ద మానవహారం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్, ఆర్ల సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు.

## ఎంపీ స్వగృహంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుందిర్పి మండల తెలుగు యువత అధ్యక్షుడు బొదపల్లి భాస్కర్.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి). :** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదానం, వాసవి వృద్ధాశ్రమం నందు వృద్ధుల మధ్య కేక్ కటింగ్ అన్నదానం కార్యక్రమాన్ని జరిపి, అనంతపురం ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకిత భావంతో,నిస్వార్థ ప్రజాసేవకు, ప్రతిరూపంగా నిలుస్తున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఈరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతపురం పట్టణంలోని ఆర్యవైశ్య హాస్టల్ నందు వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఎంపీ గారి పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు.అనంతరం అదే వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది.అదేవిధంగా, అనంతపురం ఆర్ కాన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,కూటమి నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గాంధీ విగ్రహం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## గాంధీని అవమానించిన గాడ్సే వారసులకు తగిన గుణపాఠం తప్పదు సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్

**డోన్ ప్రజా జ్యోతి :** గ్రామీణ వలసలను నివారించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చి జాతిపిత మహాత్మాగాంధీ ని అవమానించిన గాడ్సే వారసులకు తగిన గుణపాఠం తప్పదని సీపీఎం పార్టీ పట్టణ,మండల కార్యదర్శులు నక్కీశ్రీకాంత్,రామాంజనేయులు, సీఐటీయు మండల కన్వీనర్, కో, కన్వీనర్ భాస్కర్ రెడ్డి,నాగమద్దయ్య,నాయకులు చిన్న రహిమాన్,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిరినా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని నిరసన తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు.పని పొందడాన్ని హక్కుగా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టాలని నిర్ణయించడం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన క్రూర దాడి. దాని స్థానంలో పరిమిత నిధులతో అరకొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ విబిజి-ఆర్ఎఎంజి అనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య దీనికి సంబంధించిన బిల్లును కూడా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్రం ప్రతిపాదించిన ఈ కొత్తబిల్లు ఉపాధి పొందడం హక్కు అనే భావనను పూర్తిగా తుడిచి పెట్టేస్తుంది. చట్టాన్ని పథకంగా పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై పేదలను ఆధారపడేలా చేస్తుంది. ఇప్పటి వరకు కూలీల డిమాండ్ బట్టి ఉపాధిని కల్పించే విధానాన్ని మార్చివేసి స్థానికంగా అవసరం ఉంటేనే పనులు కేటాయించే పద్ధతిని అమలు చేయనున్నారు. చట్టానికి ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ పేరును కూడా నూతన బిల్లు తొలగిస్తుంది. నిధుల కోసం రాష్ట్రాలను మరింతగా కేంద్రంపై ఆధారపడేలా చేస్తుంది. తద్వారా, పేదలకు పెనుభారంగా మారుతున్న ఉదారవాద ఆర్థిక సంస్కరణల ఎజెండాను మరింతగా ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అవకాశం దొరుకుతుంది. వామపక్షాల మద్దతుతో దేశాన్ని పాలించిన




తొలి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. సార్వత్రిక ఉపాధి హక్కును సాధించాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఈ చట్టం అమలు గ్రామాల ఆర్థిక, సామాజిక స్థాయిల్లో ఆశ్చర్యకరమైన మార్పును తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణాభివద్ధికి ఇది గొప్పగా దోహదపడింది. గ్రామీణ నిరుద్యోగానికి కొంతవరకు పరిష్కారంగా నిలిచింది. దీని ద్వారా లభించిన పనుల్లో దేశ వ్యాప్తంగా 50 నుండి 60 శాతం వరకు మహిళలే పాల్గొన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వారి సాధికారతకు మార్గం వేసింది. ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నుంచి గ్రామీణులను కొంత మేరకు కాపాడింది. కరువు కాటకాలు,విరుచుకు పడినప్పుడు అండగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ పనుల్లో కూలీ రేట్లకు స్థిరత్వాన్ని తీసుకువచ్చింది. క్షేత్ర స్థాయిలో పేద ప్రజలకు ఉపయోగపడిన చట్టం మరొకటి లేదని చెప్పవచ్చు. బిజెపి అనుసరించే భూస్వామ్య, పెట్టుబడిదారీ, మతవాద రాజకీయ ఎజెండాకు ఇది భిన్నం! మహాత్మా గాంధీ పేరు కూడా వారికి తీవ్ర అసహనాన్ని కలిగించింది. అందుకే, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ చట్టాన్ని నీరుగార్చే కుట్రలు ఎన్నో చేశారు. నిధులు కోత పెట్టడంతోపాటు, చేసిన పనికి కూలీ ఇవ్వకపోవడం, అనేక ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగారు.చివరకు ఉపాధి హామీ చట్టం లక్ష్యాన్నే ధ్వసం చేస్తూ, దానితో ఏ మాత్రం పోలిక లేని 'విబిజి-ఆర్ఎఎంజి'ని రూపొందించారు. దీని ద్వారా చట్టం అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తున్నారు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రాల వాటా ఉన్న 10 శాతం మొత్తాన్ని 40 శాతానికి పెంచనున్నారు.ఈ ఒక్క చర్య వల్లే మన రాష్ట్రంపై నాలుగువేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అంచనా! ఇది 11 కోట్ల మంది కూలీల ఉపాధికి గండి కొడుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఎంత నిధి ఇవ్వాలన్నది కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. కేటాయింపును మించి ఖర్చు చేస్తే (పేదలకు పనులు కల్పిస్తే) ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. అదే విధంగా ఉపాధి కల్పించలేకపోతే పరిహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి! దీని అర్థం నిధులు సమకూర్చే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం చట్టపరంగా తప్పుకోవడమే! వ్యవసాయ పనుల కాలంలో 60 రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేయవచ్చని బిల్లులో పేర్కొనడం, కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసే రంగాల్లోనే పథకం అమలవ్వాలనే నిబంధన విధించడం ఎవరికి మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నట్లు పేర్కొనడం కూడా కేవలం ప్రచారానికే తప్ప ఆచరణలోకి రాదు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు అన్ని విధాల హాని చేసే కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వున్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,మాధవి, బీబీ, నాగరాజు, వడ్డే శ్రీను, రాజ్ కుమార్, ఖాజా ఉస్సేన్,ప్రతాప్, నాగేశ్వరరావు, మినల్ల, ముంతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం ను నెల్లూరు జిల్లా లో కొనసాగింపు కోసం నాలుగోరోజు చేపట్టిన సైదాపురం మండలం బంద్ విజయవంతం

**డిసెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి):** సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని కోరుతూ సైదాపురం మండలం కేంద్రం లో నిరసన దీక్షలు నాలుగో రోజు చేరుకున్న సందర్భంగా జె ఏ సి యిచ్చిన పిలుపు తో శుక్రవారం వ్యాపారాలు , స్కూల్ లు, జూనియర్ కాలేజ్ మూత పడింది.ప్రజలు స్వచ్ఛందంగా సైదాపురం ను నెల్లూరు జిల్లా లో ఉంచాలని ముందుకొచ్చి బంద్ ను పాటించారు. దీంతో సైదాపురం లో బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జె ఏ సి సభ్యులు పూలే టీచర్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు తుమ్మా రవి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత జిల్లాల పునర్వ్యవస్థీకరణ నాటి ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం వరకు జరుగుతూనే వుందన్నారు. ప్రజల అభిప్రాయం లేకుండా ఏకపక్షంగా మంత్రుల కమిటి నీ తీసుకొచ్చి సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను 40 కిలోమీటర్ల కు దూరం లో వున్న నెల్లూరు జిల్లా కేంద్రాన్ని దూరం చేసి 160 కిలోమీటర్ల దూరం లో వున్న తిరుపతి లో కలిపే విధంగా దుర్మార్గం గా ప్రకటించిందని దాన్ని వెంటనే వెనక్కి తీసుకుని మూడు మండలాలను నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. జె ఏ సి కో కన్వీనర్ షఫీ హరన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని




గెలిపించినందుకు మంత్రుల కమిటి పేరుతో అక్రమ నివేదికలు తెప్పించి మూడు మండలాలను తిరుపతి లో కలపాలన్న ప్రతిపాదనను ప్రజలు ఈ ప్రభుత్వం తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలు మూడు మండల లను కలిపే ప్రతి పాదనను వెనక్కి తీసుకోకుంటే వచ్చే ఎన్నికల్లో గుణ పాఠం తప్పదని గుర్తించాలని హెచ్చరించారు. మాదిగ దండోరా మండల నాయకులు గంగా ధర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వం మూడు మండలాలను తీసి తిరుపతి లో కలిపే ప్రతి పాదన తీసుకు రావటం పట్ల ప్రజలు ఆందోళన ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారన్నారు. అప్రతిపాదన ను విరమించుకుని నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. జె ఏ సి మండలం కన్వీనర్ డి పి పోలయ్య మాట్లాడుతూ బడా కార్పొరేట్ శక్తులు ధనార్జన కోసం ప్రజల అభిప్రాయం లేకుండా తిరుపతి జిల్లా లో మూడు మండలాలను కలుపుకోవాలని మంత్రుల కమిటి తో చీకటి ప్రతిపాదనను తీసుకురావడం ప్రజల్లో నెల్లూరు జిల్లా లో మూడు మండలాలను కొనసాగించాలని డిమాండ్ తో పోరాటాలకు సచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు.ప్రజలు కొత్త సంవత్సరం సంక్రాంతి పండుగలు ప్రశాంతంగా సంతోషం గా జరుపుకోవా లాంటే నెల్లూరు జిల్లా లో సైదాపురం రాపూరు కలువాయి లను యథావిధి గా నెల్లూరు లో కొనసాగించాలిలేదా గూడూరు ను జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పూలే టీచర్ ఫెడరేషన్ నాయకులు జి వి రత్నం, బి ప్రసాద్, యుటి ఎఫ్ నాయకులు పి సోమయ్య, ఆర్ వి రమణయ్య, బి జె ఏ నాయకులు వి రఘు రామ్, టి చిట్టి బాబు, కె పరంధామయ్య, ఏ పి టి ఎఫ్ నాయకులు కె రవి, ఎన్ వెంకటేశ్వర వర్మ, ఎస్ డి షరీఫ్ బాబు, ఎం చిరంజీవి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకే అక్షర ఆంధ్రా కార్యక్రమం

- మూడు సంవత్సరాల్లో శతశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యం
- శ్రీకాకుళం జిల్లా వయోజన విద్యాశాఖ డైరెక్టర్ ముద్దాడ వెంకట రమణ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే అక్షర ఆంధ్రా కార్యక్రమం ఉద్దేశ్యమని శ్రీకాకుళం జిల్లా వయోజన విద్యాశాఖ డైరెక్టర్ ముద్దాడ వెంకట రమణ అన్నారు. పొందూరు మండలం కేశవదాసు పురం , నరసాపురం గ్రామాల్లో అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా వయోజనులకు నిర్వహిస్తున్న అభ్యాసన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బోధ్ కులకు , అభ్యాసకులకు సూచన లు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మూడవ వంతు నిరక్షరాస్యులకు ఈ కార్యక్రమం ద్వారా అభ్యసన నిర్వహించడం జరుగు తుందన్నారు. పొందూరు మం డలంలో 1540 మంది మగవారు , 2006 మంది ఆడవారికి ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ మేట్లు ,మహిళా సంఘాల సి.ఎఫ్.లు వాలంటీర్లుగా వ్యవహారిస్తూ బోధిస్తున్నారన్నారు. ఈ మూడు సంవత్సరాల్లో శత శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అల్లు సోమేష్ , పర్యవేక్షకులు ఎల్ రమణమ్మ , ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,ఏ.పీ.ఓ పైల శ్రీనివాడ రావు , ఏపి.ఎఫ్ రమణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని నిరుపేదలకు చట్టపరంగా భూమిని అందించటమే నా లక్ష్యం

- మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా



**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మీటింగ్ హాల్ నందు రెవిన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. త్వరలో సచివాలయం నందు మంత్రి నారా లోకేష్ ని కలిసి ఇప్పటి వరకు పూర్తి చేసిన భూ సర్వే వివరాలు గురించి చర్చించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మంగారి మఠం మండలం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు ప్రక్రియ యొక్క పురోగతి మీద రెవిన్యూ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ చంద్ర మోహన్ వివరిస్తూ ఇప్పటికే చాలా గ్రామాలలో ఫీల్డ్ వర్క్ మొదలుపెట్టి, పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. చాల రెవిన్యూ గ్రామాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని, దొంగ పత్రాలు సృష్టించి సాగులో ఉన్నారు అని, అలాంటి వారిని గుర్తించటం జరిగింది అని తెలిపారు.ప్రతి సర్వే నెంబర్ ను క్షుణ్ణంగా పరిశీలించవలసినదిగా ఎమ్మెల్యే మరోసారి తెలిపారు. ఎమ్మెల్యేకి రెవిన్యూ అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన భూ పరిశీలన వివరాలను తెలపగా ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, అర్హులకు అన్యాయం జరగకుండా ,నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియ ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యవలెను అని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం వలన భూమి లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ భూమిని చట్టపరంగా పంచటమే తన లక్ష్యమని తెలిపారు. భూమి లేని నిరుపేదలను గుర్తించే ప్రక్రియ కూడా అతి త్వరలో గ్రామ సభలు మొదలు పెట్టి గుర్తించటం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శిరీషా, ఎమ్మార్వో కార్తీక్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం.




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** 5సంవత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీకున పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడాలని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న 3194మంది 0-5సం. లోపు చిన్నారులందరికి డిసెంబర్ 21వ తేదీన పోలియో చుక్కలు వేయ బోతున్నామని కాబట్టి అర్హులైన 0-5సం. ల పిల్లలందరికీ పోలియోచుక్కల మందు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో చుక్కల నిర్వహణపై ఏఎన్ఎమ్స్, ఆశాలు, అంగన్వాడి టీచర్ లకు పల్స్ పోలియో గురించి అవగాహన కల్పించారు .

# లెప్రసీ కాలని దుప్పట్లు పంపిణి



**డోన్ ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో లెప్రసీ కాలనీ చర్చి నందు వరల్డ్ అండ్ ప్రేయర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో సేవకుల సదస్సుకు ఆసియా దేశాల కడవరి వర్షపు సంఘాల ప్రతినిధి బ్రదర్ ధర్మవీర్ పాల్ తల్లి సంగీత పాల్ లెప్రసీ కాలనీ వారికి దుప్పట్లను అలాగే బైబిల్ మిషన్ చర్చి నందు సేవకులకు వృద్ధులకు వితంతువులకు పేదలకు దాదాపు 500 మందికి దుప్పట్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, భూషణం, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22వ తేదీన ఆనందాశ్రమం వద్ద చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలు

- భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలి
- హిందూ ధర్మ పరిరక్షణకు తనవంతుగా ముందుడగు వేయాలి
- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ పిలుపు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామంలో వెలసియున్న శ్రీ ఆనంద ఆశ్రమాన్ని ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ పిలుపుమేరకు ఈ నెల 22 వ తేదీ ఆదివారం నాడు సనాతన హిందూ ధర్మ వైభవాన్ని , దశదిశలా చాటి చెబుతున్న మహనీయులు ,ప్రవచన శిరోమణి , సరస్వతీ పుత్రులు చాగంటి కోటేశ్వర రావు సందర్శించనున్నారు. ఈ మేరకు ఉదయం 10 గంటలకు సనాతన ధర్మం , వేదాలు , పురాణాలు , ఇతిహాసాలపై ఆయన భక్తులకు ప్రవచనాలు అందజేస్తారని స్వామి శ్రీనివాసా నంద తెలిపారు. కావునా జిల్లాలో ఉన్న భక్తులు ఏవన్మంది కార్యక్రమంలో పాల్గొని చాగంటి వారు అందించే అమృత వాక్కుకు విని అమృతాన్ని పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ హిందువు మన హైందవ ధర్మాన్ని పదిల పరుచుకుని భవిష్యత్ తరాలకు భవిష్యత్ తరాలకు తమ ద్వారా చాగంటి వారి సందేశాన్ని అందించి హిందూ ధర్మ పరిరక్షణకు తమ వంతుగా ముందడుగు వేయాలని కోరారు.

# గద్దె అనురాధ కలిసిన అంకెం సురేష్ దంపతులు...!!



**జి.కొండూరు:( డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన జెడ్పీ మాజీ చైర్మన్ గద్దె అనురాధ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, జి.కొండూరు యూనిట్ కన్వీనర్, కొ-కన్వీనర్లు బెజవాడ గణపతి, పజ్జూరు శ్రీనివాసరావు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు.

ఐదు మంది పేకాట రాయుళ్లు అరెస్ట్.

వారి నుండి ఇరవై వేల ఆరు వందల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ.లోకేష్ వెల్లడి.



**కంబదూరు డిసెంబర్:19(ప్రజా జ్యోతి) న్యూస్.:** కంబదూరు మండల పరిధిలోని పాళ్ళూరు-వెంకటంపల్లి గ్రామ సమీపంలోను చెరువు కట్ట వద్ద పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు ఆ స్థావరం పై తన సిబ్బందితో కలసి శుక్రవారం దాడి చేసి,అరెస్ట్ చేశామని ఎస్ఐ లోకేష్ కుమార్ మీడియాకు తెలిపారు.ఐదుగురి నిందితులను పట్టుకుని,వారి నుండి 20 వేల 600 రూపాయల నగదును మరియు 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లుఆయన చెప్పారు.ఒక్కరు పరారీలో ఉన్నారని ఆయన తెలియజేశారు.ఉన్నత అధికారులు ఎస్పీ పి.జగదీష్ గారి,డిఎస్పీ రవిబాబు,సీఐ నీలకంఠ గారి ఆదేశాల మేరకు ఈ దాడులు జరిపామని ఆయన పేర్కొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశయి హిమాన్ను శుక్ల



**డిసెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** కలెక్టరేట్లో జిల్లాస్థాయి పరిశ్రమలు,ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మంచి అవకాశాలు మెండుగా ఉన్నాయని, నిమ్మ, వేరుశనగ, పాలు, మాంసం జిల్లాలో అత్యధికంగా ఉత్పత్తి అవుతున్నాయని, వీటినుంచి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో 14 మంది పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ఈ పరిశ్రమలన్నింటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వెంటనే భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వసతి, విద్యుత్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అలాగే ఉద్యమ్ పోర్టల్ లో అన్ని యూనిట్లను నమోదు చేయాలని సూచించారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం ఒక నెలలోపు అన్ని ఎంఎస్ఎంఈలను ఉద్యమ్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం గణపా చంద్రశేఖర్, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఖాదీ వికాస్ బోర్డు డిడి ప్రసన్నలక్ష్మి, ఆర్డీవోలు అనూష, పావని, వివిధ శాఖల అధికారులు పలు పరిశ్రమల నిర్వాహకులు, పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరాలపై పోలీసుల వేట.

### ఇద్దరు వ్యక్తులు అరెస్ట్,ముప్పై ఐదువేల స్వాధీనం చేసుకున్న పోలీసులు.



**కంబదూరు మండలం : డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి),మండల రిపోర్టర్ ఖాన్. :** కం బదూరు మండల పరిధి లోని ములకనూరు గ్రామ సమీపంలో కొంతమంది వ్యక్తులు గుట్టు గా కోడి పందాల నిర్వహించడంతో వారి స్థావ రాలపై పోలీసులు దాడులు నిర్వహిఒచారు. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు,డిఎస్పీ పర్యవేక్షణలో సీఐ ఆధ్వర్యంలో ఎస్ఐ లోకేష్, పి ఎస్ ఐ సుమన్ కలిసి కోడి పందాలపై దాడులు నిర్వహించడంతో ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసి ఒక కోడిని ఒక బైక్ ను రెండు సెల్ ఫోన్లు ను అక్షరాల 35,150 /- రూపాయలను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.

## పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీ నిర్వహణ



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 19 :** గ్రామాలలో మరియు పట్టణాలలో 5సం వత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీకున పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ కోరారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో చాగలమర్రి పట్టణం నందు పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న 0–5సం. లోపు చిన్నారులందరికి డిసెంబర్ 21వ తేదీన పోలియో చుక్కలు వేయ బోతున్నామని కాబట్టి అర్హులైన 0–5సం. ల పిల్లలందరికీ పోలియోచుక్కల మందు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో చుక్కల నిర్వహణపై ఏఎన్ఎమ్, ఆశాలు, అంగన్వాడి టీచర్ లకు పల్స్ పోలియో గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, ప్రభుత్వ బాలుర ఉన్నత ప్రధానోపాధ్యాయులు శాస్త్రీ,శివలక్ష్మి, హెచ్ ఈ విజయభారతి, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో దినానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు ఎమ్మెల్యే చిర్రి.

డిసెంబర్ 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో దినం.

.సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం



**డిసెంబర్..19( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో బరింకలపాడులో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో దినానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ఖాజీ తన్వీర్ అహమద్ ని ఘనంగా సన్మానించిన ఉర్దూ స్కూల్ మాజీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా...



**అనంతసాగరం డిసెంబర్ 19,ప్రజా జ్యోతి న్యూస్ :**అనంతసాగరం మండల ఖాజీ సయ్యద్ తన్వీర్ అహమద్ ను శుక్రవారం పాతదేవరాయపల్లికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు ఉర్దూ స్కూల్ మాజీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా స్థానిక మాష్కూర్ అలీషా ఖాదరి దర్గా ఆవరణంలో కలిసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు..దర్గా పిఠాధిపతి మజీద్ సాహెబ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో షేక్ నాయబ్, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో. బిఎస్ఎన్ఎల్ మంగా కుమారి.



**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.డిసెంబర్ 20.** ప్రభుత్వం దివ్యాంగులకు అమలు చేస్తున్న పథకాలను దివ్యాంగులు పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాలని పోడూరు ఎంపీడీవో. బిఎస్ఎన్ఎల్ మంగా కుమారి. సూ చిం చారు. పోడూరు మండల దివ్యాంగుల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు మ ల్లుల సూర్యనారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ విభిన్న ప్రతి భావంతుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పోడూ రు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఏపీఎం ఎం. సుభాషిని మాట్లాడుతూ మండల సమాఖ్య ప్రభుత్వం లక్ పతి, ఇతర గ్రూపు రుణాలు సబ్సిడీ లేకుండా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ పథకం, ఉన్నతి రుణాలు ఇప్పించడంలో సహకరిస్తామని తెలిపారు. మండల పరిషత్ ఏవో ఎం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కార్యాలయం నుంచి ఏ అవసరం వచ్చినా సత్వరం పని చేస్తామని హామీ ఇచ్చారు.ఎంజిఎన్ఆర్జిఎస్ టి ఏ బాబురావు మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణ రుణానికి జాబ్ కార్డ్ తప్పనిసరి అని, కార్డ్ జారీ చెయ్యటంలో తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగులంతా విజ్ఞానవంతులై విభిన్న ప్రతిభావంతులుగా రాణించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు మల్లుల సూర్యనారాయణ అన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుత్తుల లక్ష్మణ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు దివ్యాంగుల సమస్యలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమావేశంలో పాల్గొన్న అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమలో పాల్గొన్న అధికారులు దివ్యాంగులను సత్కరించారు. పాలకొల్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కోసూరి ఆనంద కృష్ణంరాజు దివ్యాంగులకు నిత్యావసర సరుకులను అందజేశారు. పాలకొల్లు జనతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నామవరపు లక్ష్మీ వెంకటరమణ, కార్యదర్శి బిరుదుకోట కుమారి, కోశాధికారి కేత సుబ్బారావు, వేమవరపు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మండలంలోని దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో మీ పిల్లలను చేర్చండి.ఎమ్మెల్యే అమిలినేని.

బాలవెంకటాపురం,ప్రజాదర్బార్లో ప్రజల సమస్యలు తెలుసుకున్న..ఎమ్మెల్యే.

పాఠశాల మూడు చోట్ల కాకుండా ఒకే చోట ఏర్పాటు చేస్తాం.

నాలుగు నెలల్లో రెండు రూములు,బోరు,కిచెన్ షెడ్ ఏర్పాటు చేస్తాం.

2.40 కోట్లతో గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభం.

వీధి విద్యుత్ స్థంబాలు కొత్తవి ఏర్పాటు చేశాం.

ఆర్డీటీ ఎస్సీ కాలనీలో 10 రోజుల్లో బోరు,మోటారు వేసి నీళ్లు అందిస్తాం...ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు

శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో పర్యటించి పాఠశాల కోసం స్థలం పరిశీలిస్తాం.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు 50 వేలు ఆర్థిక సాయం.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం.

గ్రామంలో వీధి బల్బులు వారంలో పూర్తి చేస్తాం.





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం మండలంలోని మారుమూల గ్రామమైన బాలవెంకటాపురం గ్రామంలో డివిజన్,మండల,సచివాలయ సిబ్బందితో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యలపై అధికారులు ద్రుష్టి సారించి ఎప్పటికప్పుడు వాటిని పరి ష్క రించాలని అధికారులకు ఎమె మ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచించారు.ఉదయం నుంచి పింఛన్ల కోసం,రెవెన్యూ సమ స్యలు,ఇళ్ల కోసం,ఇంటి పట్టాల కోసం,రస్తా సమ స్యలు, పాఠశాలలో మౌళిక వసతులు లేవని,అది కూడా మూడు చోట్ల నిర్వహిస్తున్నారని,విద్యుత్ సమస్యలు,గ్రామ స్థా యిలో ఆసుపత్రి భవనం లేదని ఇలా సమస్యలతో వచ్చిన వారి నుంచి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వయంగా స్వీకరించి అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం అయ్యేలా చూసి తనకు పరిష్కారం అయింది లేనిది తెలపాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ నిధులు ఉన్నప్పటికి గ్రామాల్లో తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోవడం,వీధి లైట్లు వేయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే ఊరుకునేది లేదని కేవలం పది రోజుల్లోగా బోరు వేయించి మోటారు బిగించి నీళ్లు అందించాలని అలాగే వీధి లైట్లు వారంలోగా వేయించి పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రతిష్ట కోసం తన వంతుగా 50 వేల రూపాయలు అందజేశారు.ఇప్పటికే గ్రామంలో 2.40 కోట్లతో సీసీ రహదారులు వేయించామని,శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో పాఠశాల కోసం అక్కడికి వెళ్లి స్థలం పరిశీలించి అవసరమైతే కొంత స్వంత నిధులు కూడా ఇస్తామని తెలిపారు.తిమ్మసముద్రం ఇండస్ట్రీయల్ పార్కులో ఇప్పటికే మంచి పరిశ్రమలు వచ్చాయని త్వరలోనే ఏర్పాటు కాబోతున్నాయని,అందులోనే చిన్న పాటి కుటీర పరిశ్రమల కోసం భూమి కేటాయించామని తిమ్మసముద్రం ఇండస్ట్రీయల్ పార్కులో మెరుగైన మౌళిక వసతులు కల్పించి ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులకు ఇబ్బంది లేకు డా చూస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పెనుమదం సొసైటీలో సార్వా సీజన్ లెక్కలపై గుసగుసలు.




**భీమవరం డిసెంబర్ 19 ప్రజాజ్యోతి న్యూస్ :** పెనుమదం గ్రామంలో ఈ సార్వా సీజన్ ధాన్యం కొనుగోళ్ల అంశం ప్రస్తుతం రైతులు, గ్రామ పెద్దలు, సహకార సంఘ సభ్యుల మధ్య చర్చకు కేంద్రబిందువుగా మారింది. పెనుమదం పీఏసీఎస్ పరిధిలో జరిగిన ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన వివరాలు బహిర్గతం కావాలన్న అభిప్రాయం ప్రజల్లో నెమ్మదిగా బలపడుతోంది.ఈ సీజన్‌లో పెనుమదం సొసైటీ ద్వారా ఎన్ని బస్తాల ధాన్యం కొనుగోలు జరిగింది? అన్న ప్రశ్న మొదటగా వినిపిస్తోంది. కొనుగోలు ప్రక్రియలో ఉపయోగించిన గోను సంచుల సంఖ్య, వాటి సరఫరా, నిల్వల వివరాలపై కూడా రైతుల్లో ఆసక్తి నెలకొంది.


మరోవైపు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు లేదా గోదాములకు తరలించేందుకు ఎన్ని వాహనాలు ఉపయోగించారు?ఆ వాహనాల సంఖ్య, ట్రిప్పుల వివరాలు, రవాణా ఖర్చులపై కూడా గ్రామంలో చర్చ సాగుతోంది. “ఒక్కో రోజు ఎంత ధాన్యం తరలించారు?” అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి.ఇక ఈ సార్వా సీజన్‌కు సంబంధించి పెనుమదం పీఏసీఎస్‌కు కమీషన్ రూపంలో ఎంత ఆదాయం సమకూరింది? అన్న అంశం రైతుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఆదాయం సొసైటీ ఖాతాల్లో ఎలా నమోదైంది? దాన్ని ఏ పనులకు వినియోగించారు? అన్న విషయాలపై స్పష్టత కోరుతున్న స్వరాలు వినిపిస్తున్నాయి.ఈ మొత్తం వ్యవహారంలో పెనుమదం సొసైటీ కార్యదర్శి పని తీరుపై కూడా ప్రజల్లో చర్చ జరుగుతోంది.

అది ఆరోపణల రూపంలో కాకుండా

“లెక్కలు స్పష్టంగా చెబితే అనుమానాలకు తావుండదు”

అన్న అభిప్రాయంగా వ్యక్తమవుతోంది.సహకార సంస్థలు రైతుల నమ్మకంపై నడుస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే ఈ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు, గోను సంచులు, రవాణా, కమీషన్ ఆదాయం వంటి అంశాలపై పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తే సొసైటీపై ఉన్న నమ్మకం మరింత బలపడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.మొత్తానికి, పెనుమదం సొసైటీలో ఈ సార్వా సీజన్ లెక్కలు ప్రస్తుతం గుసగుసల స్థాయిలో ఉన్న చర్చలను, రేపటి రోజుల్లో స్పష్టత స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్న సంకేతాలు ఈ గ్రామం నుంచి వినిపిస్తున్నాయి. కాగా పెనుమాదం సొసైటీలో జరిగినటువంటి క్రయవిక్రయాల గురించి గ్రామంలోని రైతులు ప్రజలు గుసగుసలాడుతున్న పలు విషయాలపై ప్రజల సందేహాలు నివృత్తి చేసే దిశగా సొసైటీ కార్యదర్శి భానుమూర్తిని అడిగి తెలుసుకునే ప్రయత్నం శరవాణిలో చేసినప్పటికీ సొసైటీ కార్యదర్శి భానుమూర్తి ఎంతకీ అందుబాటులోకి రాకపోవడంతో రేపు ఆయన వివరణతో కూడిన పూర్తి వాడుతున్న ప్రసరించే ప్రయత్నం చేసి ప్రజల అనుమానాలు సందేహాలు నివృత్తి చేసే ప్రయత్నం చేస్తాం.

## రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఎబిసిడి అవార్డు అందుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ



**బాపట్ల డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పర్యాటక రంగాన్ని లక్ష్యంగా చేసుకుని నకిలీ వెబ్‌సైట్‌ల ద్వారా యాత్రికులు, భక్తులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లను చాకచక్యంగా అరెస్టు చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న బాపట్ల జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఎబిసిడి (ఉత్తమ నేర నిర్ధారణ అవార్డు) అవార్డు వరించింది. ఈ అవార్డును జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ కి మరియు కీలక పాత్ర పోషించిన పోలీస్ బృందానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ అందజేశారు. పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లను పోలిన నకిలీ వెబ్‌సైట్‌లు రూపొందించి దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేస్తున్న సైబర్ ముఠాను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రాజస్థాన్ రాష్ట్రంలో నిందితులను అరెస్టు చేయడం బాపట్ల పోలీసుల ప్రతిభకు నిదర్శనమని డిజిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని ప్రత్యేకంగా అభినందించారు. సూర్యలంక హరిత రిసార్ట్స్ మేనేజర్ జి. అశోక్ ఫిర్యాదు మేరకు హరిత బీచ్ రిసార్ట్స్ సూర్యలంక, పేరుతో నకిలీ వెబ్‌సైట్ ద్వారా మోసాలు జరుగుతున్నట్టు గుర్తించిన పోలీసులు, జూన్ 16, 2024న బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో తిరుమల, శ్రీశైలం, త్రయంబకేశ్వర్ వంటి ప్రముఖ దేవస్థానాల పేర్లతో కూడా నకిలీ వెబ్‌సైట్‌లు రూపొందించి 18 రాష్ట్రాల్లో సుమారు రూ.46%–%50 లక్షల వరకు మోసం చేసినట్లు తేలింది. ప్రత్యేక బృందాల సహకారంతో జూలై 23, 2025న రాజస్థాన్ రాష్ట్రం దిగ్ జిల్లాలో పరంజీత్ (20), బిట్టూ (21) అనే నిందితులను అరెస్టు చేసి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కీలక కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు జిల్లా పోలీస్ బృందానికి ఎబిసిడి అవార్డు లభించింది.

## అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తోందని తెలిపారు. ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్ మరియు బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని, దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు. బాలల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి స్పష్టం చేశారు.

# రూ.70 కోట్లతో అంగన్ వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు

## చిన్నారులు, మహిళలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు

## ప్రతి గిరిజన బిడ్డ అంగన్ వాడీకి వచ్చి పౌష్టికాహారం తీసుకునే బాధ్యత సిబ్బందిదే

## సర్వేపల్లిలో 39 ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.13.78 కోట్లు మంజూరు

## అంగన్ వాడీ కేంద్రాల భవన నిర్మాణానికి కూడా చర్యలు

**డిసెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ముత్తుకూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంగన్ వాడీ సిబ్బందికి సెల్ ఫోన్లు పంపిణీ చేసిన సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం రూ.14 వేల విలువైన సెల్ ఫోన్ ను అందిస్తోందిజిల్లా వ్యాప్తంగా 2934 అంగన్ వాడీ కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారికి ఈ సెల్ ఫోన్లను అందిస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీకి ప్రభుత్వం రూ.70 కోట్లు కేటాయించింది..నా సోదరి మంత్రి సంధ్యారాణికి ధన్యవాదములు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా చిన్నారులు, మహిళలకు సేవలు అందించేందుకు ఈ సెల్ ఫోన్లు తోడ్పడుతాయి ఉన్నతాధికారులు ఇచ్చే సూచనలు, ఆదేశాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు దోహదం చేస్తాయి అనేక అంగన్ వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి..వాటిని పూర్తి చేసి వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం చిన్నారులను సొంత బిడ్డల్లా ఆదరిస్తూ సేవలు అందిస్తున్న అంగన్ వాడీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వేతనాలను రూ.7 వేలు నుంచి రూ.11500కి పెంచిందిగిరిజనులు, దళిత బిడ్డలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సిబ్బందికి నా సూచనప్రత్యేకంగా ప్రతి గిరిజన బిడ్డ అంగన్ వాడీ కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకునేలా చూసుకోవాలి సమాజంలో అత్యంత అమాయకులైన గిరిజనుల అభ్యున్నతి విషయంలో నేను కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాను సర్వేపల్లి నియోజకవర్గంలో 50 వేల మంది గిరిజన బిడ్డలు ఉన్నారు ఇప్పటికే 11 గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలు దత్తత తీసుకునేలా చర్యలు చేపట్టాను ఈ విషయంలో అదానీ ఫౌండేషన్, %టాజు×టా% కంపెనీలు కూడా ముందుకొచ్చాయి...ఇప్పటికే పలు కంపెనీలు తమ కార్యాచరణ కూడా ప్రారంభించాయి గిరిజన కాలనీల్లో అవసరమైన వసతులు కల్పించడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకుంటున్నారు ప్రజల ఆరోగ్యంపైనా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.



..సర్వేపల్లి నియోజకవర్గంలో 39 ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.13.78 కోట్లు మంజూరు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తాళ్లపూడిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.43 కోట్లు, ముత్తుకూరు, తాళ్లపూడిలో బ్లాక్ హెల్త్ యూనిట్ల నిర్మాణానికి మరో రూ. కోటి మంజూరయ్యాయి దాదాపు అన్ని గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్లకు భవనాలు అందుబాటులోకి రాబోతున్నాయి ముత్తుకూరు %-% మామిడిపూడి రోడ్డు నిర్మాణానికి రూ.2.16 కోట్లు మంజూరు చేయించాంఅంగన్ వాడీ భవనాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి నిధులు తీసుకొస్తాం.

# వికలాంగుల కార్యాలయంలో ఘనంగా "అంధ బంధు" డాక్టర్ పురుషోత్తమరెడ్డి 96వ జయంతి వేడుకలు

## పురుషోత్తమ రెడ్డి స్మారకార్థం

## దివ్యాంగులకు బ్లాంకెట్స్ పంపిణీ

## నేత్ర ప్రదాత పురుషోత్తమ రెడ్డి సేవలు చిరస్మరణీయం - విశ్రాంత విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఫిలిఫ్.

**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** విలక్షణమైన నాయకత్వ శైలి, నిరాడంబరత , నీతి నిజాయితీ , క్రమశిక్షణ, వృత్తిపట్ల అంకిత భావం, సమయపాలన, విధినిర్వహణలో నిబద్ధత తదితర నాయకత్వ లక్షణాలను నేటి తరం యువత, డాక్టర్ పురుషోత్తంరెడ్డి వద్ద నుండి నేర్చుకోవలసిన అంశాలు చాలా ఉన్నాయని, పులివెందుల ప్రాంతంలో అందరివాడుగా, అజాతశత్రువు గా పిలిపించుకునే అరుదైన నాయకులలో పురుషోత్తం రెడ్డి ఒకరని, స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని పక్షాలూ అంగీకరించే ఆమోదయోగ్యమైన వ్యక్తి ఆయనని, కొన్ని వేల కంటి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, ఎందరికో చూపు నిచ్చి , వారి హృదయాలలో చిరంజీవిగా నిలిచిపోయిన, అంధబంధు లేని లోటు పూడ్చలేనిదని, ఆయన సేవలను అంధులు, దివ్యాంగుల మధ్య స్మరించుకోవడం ద్వారా నిజంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరు తుందని, విద్యుత్ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఫిలిప్ పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ ఎస్ పురుషోత్తమ రెడ్డి 96వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, పట్టణంలోని ముద్దనూరు రోడులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తో కలిసి పురుషోత్తమరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు సమకూర్చిన బ్లాంకెట్స్ ను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ రఘుకర్ ఆధ్వర్యంలో జ్ఞాపకార్థ ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్ర´మానికి అధ్యక్షత వహించిన వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికి రెడ్డి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ 1991లో జరిగిన



పులివెందుల ఉప ఎన్నికలో పురుషోత్తంరెడ్డి 97 వేలకుపైగా రాష్ట్రస్థాయి రికార్డు మెజారిటీ సాధించి అసెంబ్లీలో తన వాణిని వినిపించి ,పులివెందుల ప్రధాన సమస్యలు ప్రస్తావించి, పట్టణంలో మొదటి బాలికల కళాశాల, మొదటి బైపాస్ రోడ్డు 177 గ్రామాలకు రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు , రైతాంగ సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఉత్తమ ప్రజా ప్రతినిధిగా తన పాత్ర పోషించారని, తన మరణానంతరం కూడా తన రెండు కళ్ళను దానం చేసి , మరోఇద్దరికీ చూపు నిచ్చి, మనమధ్య చిరంజీవిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని

## - కడప డీఎల్డీఏ ఈవో డాక్టర్ రాజ తిమ్మారెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 19 ( ప్రజా జ్యోతి )** పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని కడప ఈవో డాక్టర్ రాజ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బుక్కయపల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్లో భాగంగా కడప డీఎల్డీఏ ఈవో డాక్టర్ రాజతిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరా న్ని నిర్వహించారు.ఈ శిబిరం లో 35గేదెలు మరియు ఆవులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 76దూడలకు న ట్టల నివారణమందులు, 72సాధారణ చికిత్స,156గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.అలాగే పాడి రైతులకు మినరల్ మిక్చర్స్ ప్యాకెట్లను అందించారు.(సెక్స్ స్టార్టడ్ సెమెన్) లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పశు సంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ ఆర్.ధనుంజయరెడ్డి, ఇంచార్జి దువ్వూరు పశువైద్య అధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, పశువైద్యశాల సిబ్బంది,పాడి రైతులు,జీవాల సంరక్షకులు,రైతులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసిన పద్దం వెంకటకృష్ణ.



**డిసెంబర్.. 19 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో కొంతమంది యువతకు షటిల్ బ్యాట్మెంటన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.. యువత మంచి మార్గంలో నడవాలని యువతకు ఎప్పుడూ నా వంతు సహాయం నేను చేస్తూనే ఉంటానని యువత ఆరోగ్యంగా జీవిస్తూ స్పోర్ట్స్ రంగాలలో ముందుకు రావాలని జనసేన పార్టీ సేవకుడు పద్దం వెంకటకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో ఈటా. రాజు, పసుపులేటి స్వరాజ్, బొట్టు భరత్, పోలుకొండ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఎటపాక,ప్రజాజ్యోతి ప్రతినిధి డిసెంబర్ 19 :** ఎటపాక మండలం కాపవరం (నందమూరి కాలనీ) లోని ఎలోహిం ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు ప్రమీలరాణి,విజయరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నవీన్ లాజరస్, హెప్సిబా లాజరస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ గీతాలకు నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అనంతరం నవీన్ లాజరస్ మాట్లాడుతూ, యేసు క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, క్రైస్తవులు శాంతి మార్గాన్ని అనుసరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో చెడు ప్రభావాలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.తదుపరి స్థానిక పాస్టర్ పీటర్ బాబు, పల్లవి, యువత కలిసి ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో జకరయ్య, ఒనేసిము, తిమోతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ కాలనిలో దుప్పట్లు పంపిణి



**డోన్ ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో లెప్రసీ కాలనీ చర్చి నందు వరల్డ్ అండ్ ప్రేయర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో సేవకుల సదస్సుకు ఆసియా దేశాల కడవరి వర్షపు సంఘాల ప్రతినిధి బ్రదర్ ధర్మవీర్ పాల్ తల్లి సంగీత పాల్ లెప్రసీ కాలనీ వారికి దుప్పట్లను అలాగే బైబిల్ మిషన్ చర్చి నందు సేవకులకు వృద్ధులకు వితంతువులకు పేదలకు దాదాపు 500 మందికి దుప్పట్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, భూషణం, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించినారు



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 19 :** గుడిబండ :మండల కేంద్రంలోని రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో ఈరోజు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. మండల విద్యాధికారి గోవిందప్ప పర్యవేక్షణలో, జెడ్పిహెచ్ఎస్ గుడిబండ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను ప్రదర్శించే ఈ వేదికపై వివిధ అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ప్రదర్శనకు న్యాయనిర్ణేతలుగా సుజాత (ఎస్. రాయపురం), మల్లికార్జున (మందలపల్లి), రమణారెడ్డి (మొరుభాగల్), నరసింహమూర్తి (మద్దనకుంట) వ్యవహరించారు. వారు ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు రేపు, డిసెంబర్ 20/12/2025న బుక్కపట్నంలోని డైట్ కళాశాలలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో పాల్గొననున్నారు.

# మరణించిన జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసింది జనసేన నాయకులు



**ప్రజా జ్యోతి శ్రీ సత్య సాయి జిల్లా :** శ్రీ సత్య సాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండల ఒఒడిసి మండలం మిట్టపల్లి లో గత పది రోజుల క్రితం మరణించిన ఓడిసి మండల ఉపాధ్యక్షులుగా పనిచేసిన ప్రసాద్ కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం అందజేసిన జనసేన నాయకులు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని ప్రసాద్ కుమారుడికి చదివించే బాధ్యత పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్ పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ సిసిటీవీ శంకర్ కొండబోయన సతీష్ చక్రపాణి వెంకటేష్ నాయక్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు

# ధ్యానం చేయండి - ఆరోగ్యాన్ని కాపాడుకోండి ఎమ్మెల్యే చిర్రి.



**డిసెంబర్.. 19(ప్రజాజ్యోతి పోలవరం (ప్రతినిధి) :** ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉల్లాస భరితమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో ఉన్న శ్రీ రామచంద్ర మిషన్ %-% హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ నందు ప్రత్యేక ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ధ్యానం ద్వారా మనస్సుకు ప్రశాంతత లభించడమే కాకుండా, జీవనశైలిలో సానుకూల మార్పులు వస్తాయని ఆయన అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు మడివి పుల్లారావు, బద్దె ముత్యాలరావు, రావుల నాని తదితరులు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు .


# నేడు విద్యుత్ అంతరాయం



**డోన్ ప్రజా జ్యోతి:** డోన్ మండలంలోని యూ కొత్తపల్లి సబ్ స్టేషన్ లో నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, కావున మండలంలోని మల్యాల, దేవరబండ, గుండాల సబ్స్టేషన్లకు కూడా అంతరాయం ఉంటుందని అలాగే రైతులకు ఇచ్చే త్రీఫేస్ కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి 11 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఇవ్వడం జరుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర మరియు ఏఈ నాగేశ్వర రెడ్డి లు తెలిపారు, విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# ఎటపాక మండల సమస్యలపై ఎమ్మెల్యే శిరీష దేవికి వినతి

## -మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు,మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య



**ఎటపాక, ప్రజాజ్యోతి ప్రతినిధి డిసెంబర్ 19 :** ఎటపాక మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్ల పుల్లయ్య స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవికి విన్నవించారు.శుక్రవారం వారు ఎమ్మెల్యేను కలిసి మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూలంకషంగా వివరిం చారు.లక్ష్మీపురం పంచాయతీలోని మద్దిగూడెం, చింతలపాడు,పూసుగూడెం గ్రామాలకు,అలాగే విస్సాపురం పంచాయతీలోని గొల్లగొప్ప, సంగంపాడు,దొరగుట్ట గ్రామాలకు తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలి.విస్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగొప్ప,సంగంపాడు గ్రామాలకు,రాంగోపాల్పురం పంచాయతీలోని కాలువ వద్ద మరియు ఎర్రగుంటపాడు గ్రామాలకు రహదారులు నిర్మించాలి.లక్ష్మీపురం గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.బాసవాగు రేషన్ దుకాణం వద్ద నెట్వర్క్ సిగ్నల్ సమస్య తీవ్రంగా ఉండటంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ఆఫ్లైన్ విధానంలో బియ్యం పంపిణీ చేయాలని కోరారు.వినతులపై ఎమ్మెల్యే శిరీష దేవి సానుకూలంగా స్పందించారు.విద్యుత్,రహదారులు మరియు భవన నిర్మాణాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో త్వరలోనే సమీక్ష నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేసినటీడీపీ నేత రెడ్డి అమర్నాథ్





**కాకినాడ జిల్లా డిసెంబర్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు శుక్రవారం టిడిపి నేత రెడ్డి అమర్నాథ్ ఆర్థిక సాయం అందించారు.రాళ్ల అప్పారావు, ఆనందరావు, రాజు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు చొప్పున, ప్రమాదంలో పాక్షికంగా దెబ్బతిన్న పిల్లి అప్పలరాజు కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితు కుటుంబాలకు భరోసా కల్పిస్తూ రెడ్డి అమర్నాథ్ ప్రభుత్వం నుండి గృహాలు మంజూరు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీసు సత్తిబాబు, పుట్టపర్తి బాబి, లొండా వెంకటేష్, రాళ్ళ సీతారామ్, గైపూరి శ్రీను, దేప రమణ, బుద్దాల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ వినోద్ కుమార్ సమాజానికి ప్రేమ-క్షమ సందేశం



**బాపట్ల డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రేమ, దయ, క్షమ వంటి గుణాలతో నిండిన యేసుక్రీస్తు సూక్తులు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాపట్ల పట్టణంలోని షాదీఖానా భవన్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రైస్తవ పెద్దలు, పాస్టర్లకు పంచిపెట్టారు. అనంతరం కొవ్వొత్తులతో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభువు అంటేనే ప్రేమకు ప్రతిరూపమని, ఆయన పుట్టినరోజును పండుగగా నిర్వహించడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తారతమ్యాలు లేకుండా పనిచేస్తోందని తెలిపారు. అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలంతా శాంతి, సమాధానాలతో కలిసి మెలిసి పండుగను జరుపుకోవాలని కోరారు.క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జగన్నాథం పార్థసారథి మాట్లాడుతూ, క్రిస్మస్ ఆనందం అందరిలో వ్యాపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, డీఆర్‌డీఏ పీడీ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, ఫాదర్ ఇన్నయ్య, రెవరెండ్ పి. వరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఏపీ ఎస్ ఆర్ టీ సి డోర్ డెలివరీ మాసోత్సవాలు



**డోన్ ప్రజా జ్యోతి :** ఏపీఎస్ఆర్టీసి ఆధ్వర్యంలో డోన్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు నేటి నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు డోన్ డిపో మేనేజర్ ఎం వి చలపతి తెలిపారు. డిపో పరిధిలోని కార్గో కౌంటర్ల ద్వారా 87 పట్టణాలకు 50 కిలోల వరకు పార్సల్స్ ను 10 కిలోమీటర్ల పరిధిలో వేగంగా ఇంటి వద్దకే డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని డోన్, ప్యాపిలి, వెల్దుర్తి, కృష్ణగిరి పరిసర ప్రజలు వినియోగించు కోవాలని డోన్ డిపో మేనేజర్ తెలిపారు.

# పల్లె నిద్ర తో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు

జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల పల్లె నిద్ర ...
బి.కోడూరు పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో
'పల్లె నిద్ర' కార్యక్రమం లో పాల్గొన్న ఎస్.ఐ సూర్యనారాయణ రెడ్డి, సిబ్బంది



**డిసెంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బి.కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో బి.కోడూరు ఎస్.ఐ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబర్ నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరికైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల కార్యాలయం నెంబర్ 2 తనిఖీలు





శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల కార్యాలయం నెంబర్ 2 తనిఖీలు చేసిన శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి,( ఆర్డీవో,) ప్రత్యక్ష పరిశీలించారు, రైతులు మిల్లర్స్ కి నాణ్యమైన ధాన్యం ఇచ్చినప్పటికీ మిల్లర్స్ ఎఫ్ సి కి పంపించిన రైసు నూక శాతం వస్తుందని అందువలన పరిశీలన భాగముగా లోడింగ్స్ అన్లోడింగ్ లేటు అవుతున్నదన తెలియజేస్తున్నారు రైతులు పండించిన పంట మిల్లర్స్ సకాలంలో తీసుకోకపోవడం వలన. రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రైతుల పంపిస్తున్న ధాన్యం నాణ్యత లేదని. మిల్లర్స్ఒక తప్పుడు విధానాన్ని అవలంబించి రైతులు పండించే పంటను. మిల్లర్స్ సిండికేట్ గా మారి. రైతులు నుండి బస్తాకు. మూడు నుండి 6 కేజీల వరకు ఎక్కువ వెయిట్. తీసుకొని రైతులని మిల్లర్స్ మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు ఈ విషయాలన్నీ జిల్లా యత్రంగం దృష్టికి. వెళ్లడంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఆర్డిఓ పరిశీలన చేశారు తక్షణమే రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని మిల్లర్స్ కు తెలియజేస్తూ అలాగే లోడింగ్ అన్లోడింగ్ విషయంలో. జాప్యం చేయకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు. తనిఖీల పరిశీలనలో పాల్గొన్న ఆముదాలవలస మండల తాసిల్దార్ ఎస్ ,రాంబాబు , అగ్రికల్చర్ ఆఫీసర్( ఏవో) సి ఎస్.డిటి సంబంధిత అధికారులందరూ పాల్గొన్నారు.

# డిసెంబర్ 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**జగిత్యాల :** ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్. రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని విధాల సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్నివేళలా జిల్లా యంత్రాంగం సిద్ధం గా ఉండాలని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలిపారు. గత వర్షాకాలం జిల్లాలో కురిసిన వర్షాలకు సంభవించిన వరదలు వల్ల తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. అప్రమత్తత, ముందస్తు ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కోవాలని వివరించారు. మునుముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత,జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com